# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 04, ఆగష్టు 2025 16 పేజీలు




## ఆధునిక కాలానికి తగినట్లుగా విద్య ఉండాలి

- జిల్లా కలెక్టర్ షేక్ జ్వాన్‌బాషా

16వ పేజీలో...

# ఆత్మగా పెనవేసుకున్న.. బంధం

# స్నేహం



**2011 జులై 30న స్నేహితుల దినోత్సవాన్ని ప్రకటించిన ఐక్యరాజ్యసమితి**

**కల్మషం లేనిది స్నేహం**

**ఫ్రెండ్షిప్ బాండ్లను కట్టుకొని బహుమతులు ఇచ్చిపుచ్చుకున్న స్నేహితులు**

**కష్ట సమయాల్లో ఆశా కిరణంగా మారే వారే స్నేహితులు**

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆనందోత్సాహాలతో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం**

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త

మానవ జీవితంలో ప్రతి ఒక్కరికి సమస్యలు ఉంటాయి. కొందరు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుంటారు. ఏ రకమైన సమస్యలు కావచ్చు. వాటిని అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నిస్తారు. ఈ క్రమంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటారు. సమస్యలతో సతమతమవుతూ బాధపడుతున్న వారికి అండగా నిలబడి ధైర్యం చెప్పి ముందుకు సాగమని ప్రోత్సహించే వారే నిజమైన స్నేహితులు. స్నేహానికి మించిన బంధం మరొకటి లేదు. ఏదో ఒక సందర్భంలో మనసు గాయపడుతుంది. వృత్తిపరంగా పలు సందర్భాల్లో అవమానాలను ఎదుర్కోవడము సహజం. కుటుంబపరమైన సమస్యలతో కూడా ఇబ్బందులు పడుతుంటారు. ఈ క్రమంలో సర్ది చెప్పడంతో పాటు బాధలను మరిపించేందుకు ప్రయత్నించే వారే నిజమైన స్నేహితులు. బాధలో ఉన్న వారికి అండగా నిలబడి ధైర్యం చెప్పి ముందుకు సాగేలా చేయడం నిజమైన స్నేహితుడు లక్షణం. స్నేహమనేది ఆత్మగా పెనవేసుకున్న

2 లో..




16 లో..

# ఇప్పట్లో పంచాయతీ ఎన్నికలు..

# లేనట్లేనా..?

**-బిసి బిల్లు 42శాతం రిజర్వేషన్‌పై తర్జనభర్జన**

**-కేంద్ర వైఖరి తెలే వరకు ఆశావాహులకు నిరాశేనా..!**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: తెలంగాణ హైకోర్టు ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ నెలలోపు రాష్ట్రంలోని అన్ని స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల

## భీమునిపాదం వద్ద సందర్శకుల సందడి



8వ పేజీలో...

## ఆత్మగా పెనవేసుకున్న బంధం స్నేహం

(మొదటి పేజీ తరువాయి..)

బంధం. అన్ని వేళల్లో నిస్వార్థంతో ఉండే అనురాగ బంధమే స్నేహం. అందుకే స్నేహమేరా జీవితం.. స్నేహం మేరా అని అన్నారు సినీ కవి. మనుషుల్లో మార్పులు వస్తున్నప్పటికీ స్నేహానికి ఉన్న విలువ మాత్రం తగ్గలేదు. మనుషుల్లో స్వార్థం పెరగడంతో వారు కలుషితమయ్యారే తప్ప స్నేహం మాత్రం అలాగే ఉంది. స్నేహం కల్మషం లేనిదని చెప్పవచ్చు. స్నేహము అవసరాలు తీర్చుకునేంత వరకే కాకుండా జీవితాంతం ఉండాలి. కష్టాల్లో ఉన్నప్పుడు తోడబుట్టిన వారు రాకపోయినప్పటికీ స్నేహితులు వచ్చి ఆదుకుంటారని విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. నేడు ప్రపంచంలో ఆపదలో ఉన్న వారిని స్నేహితులు ఆదుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రపంచ స్నేహితుల దినోత్సవం ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. గ్రామాల్లో స్నేహితులంతా ఒకచోట సమావేశమై గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. జీవితంలో స్నేహం ప్రాధాన్యతను తెలియజేశారు. ఫ్రెండ్షిప్ బాండ్లను కట్టుకున్నారు. స్నేహితుల సహకారంతో, ప్రోత్సాహంతో ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగిన వారు ఉన్నారు. స్నేహితుల సహకారాన్ని మర్చిపోకుండా జీవితాంతం గుర్తు పెట్టుకున్న వారు ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది ఉన్నారు. తాను ఈరోజు ఒక స్థాయిలో ఉన్నాను అంటే తల్లిదండ్రుల తర్వాత స్నేహితుడే అని గర్వంగా చెప్పుకుంటున్న వ్యక్తులు లేకపోలేదు. ఒకసారి ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే, పుస్తకాలను పఠిస్తే అర్థమవుతుంది. పురాణాలనుంచి స్నేహమనే బంధానికి ఉన్న విలువ చెప్పలేము. పురాణాల్లోని శ్రీకృష్ణుడు, శ్రీరాముడు, సుగ్రీవుడు, దుర్యోధనుడు, ఇంద్రుడు మొదలుకొని నేడు ఉన్న దేశాధినేతల వరకు ఎంతోమంది గొప్ప స్నేహితులు. స్నేహం గొప్పతనాన్ని ప్రపంచవ్యాప్తంగా తెలియజేస్తున్నారు. దేశాల మధ్య స్నేహభావాన్ని పెంపొందించుకొని అభివృద్ధికి కూడా బాటలు వేసుకుంటున్నారు. స్నేహపూర్వకమైన వాతావరణంతోనే విజయాలను సాధించవచ్చని ఆయా దేశాధినేతలు చెప్తున్నారు. నేటి సమాజంలో పలు కారణాలతో స్నేహితుల మధ్య చిచ్చు రగులుతుంది. స్వార్థము, ఆర్థికపరమైన, రాజకీయపరమైన తదితర కారణాలే స్నేహాన్ని విడదీస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి 2011 జూలై 30ని అంతర్జాతీయ స్నేహ దినోత్సవంగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు సమాజాల మధ్య పరస్పర అవగాహన సామరస్యము శాంతిని ప్రోత్సహించడమే దీని ఉద్దేశ్యం. అమెరికాలో 1950 సంవత్సరంలో ప్రారంభమైంది. హాల్ మార్క్ కార్డ్స్ వ్యవస్థాపకురాలు జాయిస్ హాల్ ప్రజలంతా ఒకరికొకరు కృతజ్ఞతలు చెప్పుకొని స్నేహాన్ని గుర్తు చేసుకుంటూ సరదాగా గడపాలని భావించారు. ఈ విధంగా స్నేహితుల దినోత్సవం వాడకలోకి వచ్చింది. వయస్సు, భాష, కులం తో సంబంధం లేకుండా హృదయాలతో ఏర్పడే సంబంధమే స్నేహం. ఫ్రెండ్షిప్ డే ఒక మంచి స్నేహితుడు. జీవితంలోని ఒత్తిడిని ఎలా తగ్గించగలడో కష్ట సమయాల్లో ఒక ఆశా కిరణంగా ఎలా మారగలడు సంతోషకరమైన క్షణాలను చిరస్మరణీయంగా ఎలా మారుస్తాడు గుర్తుచేస్తుంది. అన్ని బంధాలు దేవుడు ఇస్తే మనుషులు తనకు తానుగా ఏర్పాటు చేసుకునే బంధం స్నేహబంధం. ఫ్రెండ్షిప్ డే సందర్భంగా స్నేహితులు బహుమతులను ఇచ్చిపుచ్చుకున్నారు. పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో సమ్మేళనాన్ని నిర్వహించుకుంటున్నారు. స్నేహితులంతా ఒకచోట సమావేశమై గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నారు. స్నేహితులలో ఎవరైనా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు ఉంటే వారిని ఆదుకునేందుకు సహకరిస్తున్నారు. స్వచ్ఛంద సంస్థలను ఏర్పాటు చేసి సామాజిక సేవా కార్యక్రమాలను కూడా చేపడు తున్నారు. చదువుకున్న పాఠశాలల అభివృద్ధికి సహకరిస్తున్నారు. మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ స్నేహితులకు అండగా ఉంటూ వారి అభివృద్ధికి తోడ్పడుతున్నారు. రానున్న రోజుల్లో స్నేహభావం మరింత పెంపొంది తోటి స్నేహితులకు అన్ని విధాలుగా సహకరించేలా స్నేహం ముందుకు సాగాలని ప్రతి ఒక్కరు అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ సందర్భంగా కోరుకుంటున్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందిస్తాం

### -మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

రామడుగు ప్రభాత వార్త:



రేషన్ కార్డు కలిగి ఉండాలన్న ప్రతి పేదోడి కళను సాకారం చేస్తూ రామడుగు మండలం షానగర్ లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అధ్యక్షతన జరిగిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి సంక్షేమం రవాణా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం లబ్ధిదారులకు ఆహార భద్రత ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డుల ఊసే లేకుండా పేదోళ్ల పొట్ట కొట్టారని, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా నియంత పరిపాలన కొనసాగించారన్నారు. కానీ మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడమే కాకుండా పేదోడి కడుపు నింపాలన్న సంకల్పంతో సన్న బియ్యం పంపిణీ చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియని ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నట్లయితే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చొప్పదండి నియోజకవర్గంలో ఇరిగేషన్ కు సంబంధించిన పెండింగ్ లో ఉన్న అన్ని పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని, చొప్పదండిలో ప్రతీ ఎకరానికి సాగునీరు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకుని తెలంగాణ ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా నీతి నిజాయితీతో కూడిన ప్రజా పరిపాలన అందిస్తున్న ఆయన్ని మళ్ళీ అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ ఆలం గౌస్ పాషా సివిల్ సప్లైఅధికారులు, రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## అమలు చేయకుంటే సింగరేణి వ్యాప్తంగా పోరాటాలు చేస్తాం

**-55 మందికి కేవలం 5గురిని మాత్రమే అన్‌ఫిట్ చేయడం దారుణం**

**-టిబిజికెఎస్ ఇన్‌ఛార్జి కొప్పుల ఈశ్వర్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే సింగరేణి వ్యాప్తంగా పోరాటాలు చేస్తామని టిబిజికెఎస్ ఇన్‌ఛార్జి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గోదావరిఖనిలోని టిబిజికెఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో 9 నెలల తర్వాత జ్యూలై 30, 31న జరిగిన మెడికల్ బోర్డుకు పిలిచిన ఉద్యోగులలో 55 మందికి కేవలం 5గురిని మాత్రమే అన్‌ఫిట్ చేయడం దారుణమన్నారు. మైనింగ్ స్టాఫ్‌కు సూటబుల్ జాబ్ అని చెప్పి జనరల్ అసిస్టెంట్‌గా మార్చడం గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల వైఫల్యమని పేర్కొన్నారు. గతంలో మాజీ సిఎం కెసిఆర్ వందకు వంద శాతం ఉద్యోగాలు ఇవ్వాలని కోరారని, మెడికల్ బోర్డుకి ఇబ్బంది జరుగుతుందని 80 నుండి 90శాతం ఇన్వాల్యుయేషన్ చేశారన్నారు. 19వేల మందికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ఇప్పటి పరిస్థితి చూస్తే రాబోయే రోజుల్లో కారుణ్య నియామకాలను కనుమరుగు చేసే పరిస్థితి కనబడుతుందని పేర్కొన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిపోయి మంత్రులు, ఎమ్మెల్యేలు ఆధిపత్యం నడుస్తుందని, టిబిజికెఎస్‌లో పనిచేసే నాయకులను ఇబ్బంది పెట్టే కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. రాజకీయ జోక్యంతో ట్రాన్స్‌ఫర్ అయిన టిబిజికెఎస్ నాయకులు మాదాసు రామ్మూర్తి, జావిద్ పాషా, కొమురయ్యల ట్రాన్స్‌ఫర్‌లను వెంటనే రద్దు చేయాలని యాజమాన్యాన్ని కోరారు. సింగరేణిలో రక్షణ వైఫల్యాలు జరుగుతున్నాయని, మందమర్రిలో జరిగిన ప్రమాదంలో ఎస్‌డిఎల్ యాక్టింగ్ ఆపరేటర్ రాచపల్లి శ్రావణ్ కుమార్ మరణించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. రక్షణ కమిటీ సమావేశాలు ఏ్కడెనాలో జరగడం లేదన్నారు. యాజమాన్యం రక్షణపై శ్రద్ధ లేకపోవడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మెడికల్ బోర్డులు అప్లై చేసుకున్న వారందరిని అన్‌ఫిట్ 100శాతం చేస్తామని, ఎలక్షన్ల ముందు వాగ్దానాలు చేసి ఎఐటియుసి, ఐఎన్‌టియుసి నాయకులు కార్మికుల నోట్లో మట్టి కొట్టారని, 30, 31 తేదీల్లో జరిగిన మెడికల్ బోర్డును పున సమీక్షి ంచి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

## అల్లుడు హరీష్ రావు, మామ కేసీఆర్ నీటి జలాల దొంగలు

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



అల్లుడు హరీష్ రావు,మామ కేసీఆర్ నీటి జలాల దొంగలు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో గల గోలివాడ వద్ద రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చుక్క నీరు లేకుండా ఈ ప్రాంత రైతన్న ఎండబెట్టి మెదక్ జిల్లాకు ఈ ఈ ప్రాంత రైతుల పొట్ట కొట్టి మెదక్ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు ఈ ప్రాంత నీటి వనరులు దోచుకెళ్ళి అల్లుడు హరీష్ రావు, మామ కేసీఆర్ రైతుల నోట్లో మట్టి కొట్టారని మండిపడ్డారు. అంతేకాకుండా కనీసం షట్టర్లు పోతే కూడా డి83 మెయిన్ కెనాల్ 27 ఎల్ 17 కెనాల్ కు సంబంధించిన ఒక్క తూము కూడా రిపేర్ చేయకుండా లైనింగ్ పోతే నిర్మాణం చేయకుండా ఈ ప్రాంత రైతాంగాన్ని పొట్ట కొట్టిన చరిత్ర బి ఆర్ ఎస్ ప్రభుత్వందని, రైతుల ఉసురు పోసుకుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పత్తిపాక నర్సింగ్పూర్ రిజర్వాయర్ తో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు సహకారంతో ఈ ప్రాంత రైతంగానికి నీళ్ళు అందించి సస్యశ్యామలం చేస్తామని ఎమ్మెల్యే విజయ రమణారావు పేర్కొన్నారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో రాబోయే 2028, 2029 సంవత్సరంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష ను నెరవేరుస్తామని తెలిపారు. ఆయకట్టు స్థిరీకరణ జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో త్వరితగతిన జీవోలు తీసుకువచ్చి ఈ ప్రాంత ప్రజల సస్యశ్యామలంగా ఉండే విధంగా మరింత ముందుకు వెళ్లే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రెండు లక్షల 25 వేల ఆయకట్టు ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా పత్తిపాక రిజర్వాయర్ చేపట్టినట్లయితే రామగుండం, మంథని,కాల్వ శ్రీరాంపూర్, ధర్మారం ఓదెల, ఈ ప్రాంత ప్రజలకు పంటలు ఎండిపోకుండా ఉండేందుకు ఎంతగానో ఉపయోగపడు తుందని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఐదు లక్షల 40 వేల ఎకరాలకు ఎస్ ఆర్ ఎస్ పి కెనాల్ ద్వారా రైతులకు సాగునీరు అందించేవారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రాగానే ఎన్నడు లేని విధంగా టెల్ ల్యాండ్ ప్రాంతాలకు ఏ ఒక్క ఎకరం పంటలు ఎండిపోకుండా ప్రజా ప్రభుత్వం నీరు అందిస్తుందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్టే కోల వేణుగోపాల్, సూర సమ్మయ్య పర్శ వేణి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేది ఎప్పుడో ?

### -బిల్లులు మంజూరీకాక మధ్యలో నిలిచిన బ్రిడ్జి పనులు- గ్రామస్తులకు తప్పని తిప్పలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

మండలంలోని యామాపూర్ ఫకీర్ కొండాపూర్ గ్రామాల మధ్య నిర్మాణంలో ఉన్న వంతెన పనులు బిల్లులు చెల్లించలేక పోవడం వల్ల నిలిచిపోయాయి. వివరాల్లోకి వెళితే మండలంలోని ఫకీర్ కొండాపూర్ గ్రామానికి వెళ్లడానికి రెండు రోడ్డు మార్గాలు ఉన్నాయి. ఒకటి ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ గ్రామం నుంచి వెళ్లేదారి, రెండవది మల్లాపూర్ మండలం నడికుడ గ్రామం నుంచి వెళ్ళేది. అయితే ఈ రెండు రోడ్డుమార్గాలలో లెవెల్ వంతెనలు ఉండడం వల్ల ప్రతి వర్షాకాలంలో వాగుల వరద ఉధృతికి రాకపోకలు నిలిచిపోతాయి. మరో మార్గం గ్రామానికి వెళ్లేందుకు లేకపోవడంతో వర్షాకాలం వాగులు ఉప్పొంగిన ప్రతిసారి గ్రామంలో నుంచి రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుంది. గ్రామానికి వెళ్లేందుకు వీలు కాకపోవడంతో ఒక్కోసారి విద్యార్థులకు యామాపూర్ గ్రామంలో బస ఏర్పాటు చేసిన రోజులు లేకపోలేదు. దీంతో లో లెవెల్ వంతెన స్థానంలో హై లెవెల్ వంతెనల నిర్మాణానికి అప్పటి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు రూపాయలు 2 కోట్ల 77 లక్షల 57 వేల ఆర్ అండ్ బి నిధులతో పకీర్ కొండాపూర్ యామాపూర్ గ్రామాల మధ్యన వంతెన నిర్మాణానికి భూమి పూజ చేశారు.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని చండీ, కుబేర, పాశుపత యాగం

*రాజాపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త*

రాజాపేటకు చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర్ శర్మ అధ్యక్షతన శనివారం భువనగిరి ఎమ్మెన్నార్ గార్డెన్ లో ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా స్థాయి ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జూలై నెలలో హైదరాబాద్ తుల్జా భవన్లో నిర్వహించిన చండీ, కుబేర, పాశుపత యాగం విజయవంతం అయినందుకు భువనగిరిలో రాష్ట్రంలోనే మొట్టమొదటి అభినందన సభ ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర శర్మ తెలుపుతూ కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు పాలకులు ఆయురారోగ్యాలతో ఉండాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షి స్తూ ధూప, దీప, నైవేద్య అర్చక జీవితాలు బాగుపడాలని





హైదరాబాదులో చండీ కుబేర పాశుపత యాగం నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి తిరునగరి వెంకటాద్రి స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ధూప దీప నైవేద్య అర్చకులకు తెలియజేస్తూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘ కన్వీనర్ హర కీర్తి అమరేశ్వర శర్మ, మహిళా కన్వీనర్ విశాలాక్షి , రాష్ట్ర సహాయ కార్యదర్శి పవన్ శర్మ, ప్రచార కార్యదర్శి పరిపూర్ణాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమారా చార్యులు, కోశాధికారి అమలేశ్వర్, గౌరవ సలహాదారులు వేణుగోపాల శర్మ,,సభ్యులు కిషోర్ కుమార చార్యులు, కోటేశ్వర్ వల్లంబట్ల శ్రీనివాస్ శర్మ, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, జిల్లా అర్చకులు పాల్గొన్నారు. యాగంలో పాల్గొన్న జిల్లా అర్చకులకు రాష్ట్ర అధ్యక్షులు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు జిల్లా అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర్ శర్మ పాల్గొన్న వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఇతర రాష్ట్ర బాధ్యులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం



*తుర్కపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త*

గ్రామీణ వికాసం బీజేపితోనే సాధ్యమని మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు..ఆదివారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో 43,44 ,45 బూత్ లలో గ్రామీణ వికాసం బిజెపి తోనే సాధ్యం అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. తెలంగాణలో మార్పు రాలేదని, బతుకులు మారలేదని, కాంగ్రెస్, బీఆర్ఎస్ దొందు దొందే అన్న చందంగా పాలన ఉందని అన్నారు. బీఆర్ఎస్ పాలన ఫామ్ హౌస్ నుండి సాగితే కాంగ్రెస్ పాలన ఢిల్లీ నుండి సాగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని, నిరుద్యోగ భృతి, మహిళలకు 2500 ఆర్థిక సహాయం, ఉచిత స్కూటీలు, కళ్యాణ లక్ష్మి తులం బంగారం కోసం మహిళలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాట పెంటయ్య, బానోతు శంకర్ నాయక్, బోట్ల నరసింహ యాదవ్, ఏడుమూల ఆంజనేయులు, పాముల ప్రవీణ్, మేకల పాండు యాదవ్ ,పాముల రవి, పాముల రామచంద్రం, లెక్కల బిక్షపతి, నరేష్ నాయక్ ,బాలకృష్ణ, సన్నీ, అనిల్ ,వేణు పాల్గొన్నారు

# గోపాలమిత్ర కుటుంబానికి రూ. 68వేల సాయం

*రాజపేట ఆగస్టు 3 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం( టీఎస్ఎల్డిఏ)లో పనిచేస్తున్న రాజాపేట మండలం, బొందుగుల గ్రామానికి చెందిన అమరాజు పరుషరాములు (గోపాలమిత్ర) ( 50) జూలై 28న చనిపోగా యాదాద్రి భువనగిరి జిల్లాలో పని చేస్తున్న 63 మంది గోపాల మిత్రులు,5 గురు మైత్రిలు కలిసి తన కుటుంబానికి 68,000 రూపాయలు ఆర్థిక సహాయం ఆదివారం అందజేసి కుటుంబానికి మానసికంగా ధైర్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వంగూరి గోవింద్, జిల్లా అధ్యక్షులు పులెపాక రాములు, ఉప అధ్యక్షులు కంకల మల్లేశం, జిల్లా సలహాదారు బర్మా రాంచందర్ ,ప్రధాన కార్యదర్శి రేగు బాలరాజు, రాష్ట్ర ఉప అధ్యక్షులు సట్టు బాలకిషన్, కమిటీ మెంబర్ శికిలం కుమారస్వామి,గోపాల మిత్రులు సుధాకర్, మైత్రి మెరుగు



స్వామి, ముత్తయ్య,కొమురయ్య, శ్రీకాంత్, వేణు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గొలుసు కట్టు చెరువులను, నింపండి

*రాజాపేట ఆగస్టు 3 ప్రభాత వార్త*



రాజపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరి చేసి, మండలంలోని అన్ని గొలుసు కట్టు చెరువులను కాలువల ద్వారా నీటిని నింపాలని కోరుతూ ఆదివారం రాజపేట మండల బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ అభివృద్ధి పత్రం అందజేశారు.భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మేకల రమేష్ అధ్యక్షతన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని కలిసి వెంటనే మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మండలంలోని అన్ని గొలుసుకట్టు చెరువుల నింపాలని కోరారు. ఒకవేళ జాప్యం చేసినట్లయితే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు ధర్నా చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాజపేట మాజీ ఎంపిటిసి దాచేపల్లి రాజు, పట్టణ అధ్యక్షులు సాధన బోయిన శంకర్, కుమ్మరి లక్ష్మణ్,దాచేపల్లి శ్రీనివాస్, మెండు భగవాన్ రెడ్డి, మార్క శివ,కాసోజు సంపత్, బిర్రు సురేష్, కోయ మధు,చింతం వేణు,పూస రాజు, చిగుల్లా బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

*తుర్కపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త*



త్తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామానికి చెందిన జూపల్లి పెద్ద సత్తెమ్మ ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, ఆవుల అశోక్, ఆలేటి శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుకుట్ల ఇస్తారి, జూపల్లి నాగేష్, సాప బిక్షపతి, పాల్గొన్నారు

# పోచమ్మ తల్లి బోనాల పండుగ




*తుర్కపల్లి, ఆగస్టు 3 ప్రభాత వార్త*

త్తుర్కపల్లి మండల కేంద్రంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలందరూ డప్పు చప్పులతో బోనాలను పోచమ్మ తల్లి దేవాలయం వద్దకు తీసుకెళ్లి బోనాలను అమ్మవారికి సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ప్రతి ఏటా శ్రావణ మాసంలో నిర్వహించే బోనాల్లో భాగంగా అమ్మవారికి బోనాలను సమర్పించినట్లు, పిల్లాపాపలతో గ్రామమంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పలుగుల మైసమ్మ తల్లిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

*తుర్కపల్లి ,ఆగస్టు 3 ప్రభాత వార్త*



వాసాలమర్రి గ్రామ పరిధిలోని శ్రీ పలుగుల మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ కొక్కొండ సత్తయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగల రాజయ్య, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ డొంకెన్ వెంకటేష్, జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మండల ఉపాధ్యక్షులు రాజారాం నాయక్, పనగట్ల సుదర్శన్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు, పాల్గొన్నారు

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

*రాజపేట ఆగస్టు 3 ప్రభాతవార్త*

ఆర్థిక ఇబ్బందులు తాళలేక అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రఘునాథపురంలో చోటుచేసుకుంది. గడ్డమీది మల్లేశం తండ్రి కృష్ణయ్య కి ఇద్దరు కుమార్తెలు, ఒక కొడుకు.అతని కొడుకు గడ్డమీది రాజు(25) సంవత్సరాలు వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. శనివారం సాయంత్రం 6.00 గంటల సమయంలో బయటికి వెళ్తున్నానని చెప్పి తన బైక్ పైన ఇంటినుండి బయటికి వెళ్లిన రాజు రాత్రి ఇంటికి రాలేదు. అతని తండ్రి తెల్లవారుజామున 5.00 గంటలకు వ్యవసాయ బావి వద్ద కి వెళ్లి చూడగా పశువుల కొట్టంలో అతని కొడుకు గడ్డమీది రాజు మంచం పై పడుకొని చనిపోయి ఉన్నట్లు గమనించాడు. మృతుడికి ట్రాక్టర్ ఫైనాన్సుతో పాటు మరికొన్ని అప్పులు ఉన్నాయి.ఆర్థిక ఇబ్బందులతో తన కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడు తండ్రి ఫిర్యాదు చేయగా ఎస్ ఐ ఎస్.అనిల్ కుమార్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# లేబర్ సెల్ అధ్యక్షునిగా జీవన్ రెడ్డి

*యాదగిరిగుట్ట, జులై 3 ప్రభాతవార్త*



లేబర్ సెల్ స్టేట్ ఇంచార్జ్ జగన్నాథ్ రావు !! స్టేట్ అధ్యక్షులు రాంబాగ్ ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం వివిధ జిల్లాల అధ్యక్షులను నియ మించడం జరిగింది. ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులుగా సుడుగు జీవన్ రెడ్డి ని నియమించారు. ఈ ఎన్నికకై సహకరించిన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీ ఉమ్మడి జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఉత్తంకుమార్ రెడ్డి కి ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు బీర్ల అయిలయ్యా కి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా లేబర్ సెల్ నూతన అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట కాంగ్రెస్ నాయకులు వంగపల్లి అరుణ్ కుమార్ చింతకింది రాజు ఎర్రగుంట్ల చంద్రశేఖర్ ప్రశాంత్ సాంబారపు ప్రేమ్ కుమార్ సుడుగు భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

# కాళేశ్వరంలో విశిష్ట పూజలందుకున్న స్వామివారు

-సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు

-స్వామివారికి పత్రితో ప్రత్యేక అలంకరణ

-దర్శనానికి క్యూలైన్‌లో బారులు తీరిన భక్తులు

*కాళేశ్వరం, ఆగష్టు 3, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారు శ్రావణ మాసం రెండవ ఆదివారంలో భాగంగా విశిష్ట పూజలందుకున్నారు. సుదూర ప్రాంతాల నుండి భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు కాళేశ్వరం చేరుకొని ముందుగా త్రివేణి సంగమ గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించారు.



శివసత్తులు సైకత లింగాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. గోదావరిలో శివసత్తులు పూనకాలతో ఊగారు. గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలైన్‌లో బారులు తీరారు. ఆదివారం సెలవు దినం కావడంతో ఆయా ప్రాంతాల నుండి వందలాదిగా భక్తులు తరలి వచ్చారు. స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించడంతో పాటు ఆలయ అర్చకుల నుండి ఆశీర్వచనం తీసుకున్నారు. శుభానంద దేవి ఆలయంలో కుంకుమార్చనలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. శ్రావణ మాసం కావడంతో భక్తులతో కాళేశ్వర ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో పరిఢవిల్లుతుంది.



## గ్రంధాలయ చైర్మన్‌ను సన్మానించిన గౌడ సంఘం నాయకులు

*కాళేశ్వరం, ఆగష్టు 3, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా నియామితులైన కోట రాజబాబు గౌడ్‌ను ఆదివారం మహదేవపూర్ లోని వారి నివాసంలో కాళేశ్వరం గౌడ సంఘం మాజీ అధ్యక్షులు కొండ్రా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ..గౌడజాతి ముద్దు బిడ్డకు జిల్లా స్థాయిలో గ్రంధాలయ చైర్మన్ పదవి దక్కడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. మంథని నియోజకవర్గంలో గౌడ సామాజిక వర్గాన్ని గుర్తించి చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల కాళేశ్వరం గౌడ సంఘం తరపున తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబుకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉపాధ్యక్షులు పొన్నం లింగయ్యగౌడ్, గంట వెంకటస్వామి గౌడ్, బైరి రాజబాబుగౌడ్, దూది వెంకటస్వామి గౌడ్, కోరు కొప్పుల సదాశివ్ గౌడ్ పాల్గొన్నారు.

## మంత్రి కుమారుని జన్మదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

-పూజల్లో పాల్గొన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

*కాటారం, ఆగష్టు 3, ప్రభాతవార్త*



రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మాత్యులు దుదిల్ల శ్రీధర్ బాబు ఆదివారం ధన్వాడలోని దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీధర్‌బాబు కుమారుడు అనిరుద్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలతో మొక్కులు చెల్లించుకున్నారు. అనిరుద్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా దత్తాత్రేయ స్వామిని వేడుకున్నారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అంగోతు సుగుణ, కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు, మాజీ ఎంపిటీసీ జాడి మహేశ్వరి-రమేష్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చీమల సందీప్, మండల యూత్ అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు, భక్తులు స్వామివారి తీర్థప్రసాదాన్ని స్వీకరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కళాకారులంతా సాధనతోనే మహోన్నతులుగా తీర్చిదిద్దబడుతారు

-మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య

-గారెపల్లిలో ఏడికె డ్యాన్స్ అకాడమి ప్రారంభం

*కాటారం, ఆగష్టు 3, ప్రభాతవార్త*



డ్యాన్స్ కలలో రాణిస్తే ఆరోగ్యంతో పాటు ఆదరాభిమానాలు అందుతాయని కాటారం వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమయ అన్నారు. ఆదివారం కాటారం మండల కేంద్రమైన గారెపల్లిలోని జక్కు నరసింహులు కాలనీలో ఏడికె డ్యాన్స్ అకాడమీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చిన్నారి బాలబాలికలంతా క్రమం తప్పకుండా నృత్యంలో శిక్షణ తీసుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. గొప్ప గొప్ప కళాకారులంతా సాధనతోనే మహోన్నతులుగా తీర్చిదిద్దబడ్డారని అన్నారు. మాస్టర్ రాకేష్, డ్యాన్స్ అకాడమీ నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. కాంగ్రెస్ పార్టీ మండల మహిళా నాయకురాలు అయిత శకుంతల, నాయకులు భూపెల్లి రాజు, గుర్సింగ బాపు, రాజు, లింగయ్య, మహేష్, సమ్మయ్య, బాల బాలికలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*మహముత్తారం, ఆగష్టు 3, ప్రభాతవార్త*

మహముత్తారం మండలంలోని బోర్లగూడెం సబ్‌స్టేషన్ పరిధిలో 33కేవీ లైన్ మరమ్మతుల దృష్ట్యా నేడు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని విద్యుత్ శాఖ ఏఈ గుర్రాల ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆదివారం ప్రకటనలో పేర్కోన్నారు. కావున సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు సంబంధించి విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

*కాటారం, ఆగష్టు 3, ప్రభాతవార్త*



మనిషి జీవితంలో మనిషికి కావలసింది ఆస్తులు అంతస్తులు కాదని కష్టాల్లో బాధల్లో మిత్రమా నీకు నేనున్నాని, ఎప్పటికీ నిన్ను వదలక నీ నీడల నీతోనే ఉంటాను అని ధైర్యం చెప్పి భరోసా ఇచ్చే ప్రియా స్నేహితులు ఉంటే చాలని ఈ లోకానికి సాటి చెప్పేది స్నేహం ఒకటే అని అన్నారు. ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కాటారం మండలంలోని కాటారం గ్రామపంచాయతీలో వాకర్స్ గ్రూప్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్, స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు కొట్టె సతీష్ అధ్యక్షతన కేక్ కట్ చేసి స్నేహితుల దినోత్సవ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర రైస్ మిల్ మేనేజింగ్ పార్ట్నర్ కముటాల రవీందర్, అడ్వకేట్ ఆకుల రాములు, కట్ల రవి కుమార్, పున్నం సుమన్, కదారి విక్రమ్, మానేం రాజబాబు, పున్నం మహేష్, పైడాకుల మహేష్, గోనె మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఫ్రెండ్షిప్ డే వేడుకలు

*కాటారం, ఆగష్టు 3, ప్రభాతవార్త*

కాటారం మండలం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఫ్రెండ్షిప్ డే వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఫ్రెండ్షిప్ డే రోజు ఒకరికి ఒకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా పాటలు, క్విజ్, ఆటల ప్రోగ్రాములు జరుపుకున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు మద్ది నీరజ, జిల్లా గౌరవ అధ్యక్షురాలు పవిత్రం నిర్మల, మద్ది శ్రీదేవి, కలికోట కల్పన, అనంతుల అనిత, జ్యోతి, అరుణ, లహరి, మాధవి, విజయ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



# విద్యార్థి ప్రాణాలతో చెలగాటమానుకున్న కార్పొరేట్ విద్యాసంస్థలు

ఆగస్టు 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హనుమకొండ నయీమ్నగర్లో లోని ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో చదువుతోన్న విద్యార్థిని అనుమానాస్పదంగా మృతి చెంది కలకలం రేపింది. మంచిర్యాల జిల్లాకు చెందిన మిట్టపల్లి శివాని (16) ఎం.పి.సి మొదటి సంవత్సరం విద్యార్థినీ, కళాశాల ప్రాంగణంలోనే మృతిచెందింది. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం లేకుండా కళాశాల యాజమాన్యం నేరుగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి మార్చురీకి తరలించింది. ఈ చర్య పై శివాని కుటుంబ సభ్యులతో పాటు విద్యార్థులలోనూ తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఘటనాస్థలంలో ఒక సూసైడ్ నోట్ లభించింది. అందులో కళాశాలలో చేర్చే ముందు ఒక్కసారి ఆలోచించాల్సిందిలే అంటూ అ చదువు నాకు అర్థం అవుతలేదు మా తల్లి తండ్రులు ఇంత ఫీజ్ కట్టి చదువుతున్న నాకు సరైన మార్కులు రావడంలేదు అని శివాని తన మనోవేదనను వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. ఈ కార్పొరేట్ విద్యా విధానమే తన చావుకు కారణం అని ఆ లేఖలో తాను స్పష్టంగా తెలియచేసింది. అంతేగాక ఈ లేఖతో మరింత అనుమానాలు ముదిరాయి. పూర్తి విషయాలను వెలికితీసేందుకు పోలీసులు విచారణ ప్రారంభించారు.



కళాశాల యాజమాన్యం నుంచి ఇప్పటివరకు అధికారిక స్పందన రాలేదు. విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఈ ఘటనపై సీరియస్ గా స్పందిస్తూ, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని, వారి కుటుంబానికి 50 లక్షల ఎక్స్రేషియా అందించాలని. పై అధికారులు తన చావుకు కారణంమైన విద్య సంస్థ పర్మిషన్ రద్దు చేసి ముసివేయాలని పిడిఎస్యు విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాము.

## తల్లిదండ్రులు, ప్రైవేటు విద్యాలయాల యాజమాన్యాలు కళ్ళు తెరవాలి

రాకేష్ రెడ్డిఆగస్టు 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

హన్మకొండ, నయీం నగర్ లోని ఓ ప్రయివేటు కళాశాలల లో విద్యార్థిని శివాని సూసైడ్ పై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, ఈ సందర్భంగా వారు స్పందిస్తూ, పత్రికా ప్రకటన విడుదల చేయడం జరిగింది. రాకేష్ రెడ్డి కామెంట్స్: తల్లిదండ్రులు, ప్రయివేటు విద్యాలయాల యాజమాన్యాలు కళ్ళు తెరవాల్సిన తరుణమిది. సోషల్ స్టేటస్ కోసం, మార్కుల మోజులో, ర్యాంకుల వేటలో పడి పిల్లలను మానసిక 1స్థితిని పరిగణలోకి తీసుకోకుండా ఒత్తిడికి గురిచేస్తున్న వాళ్లందరికీ ఇది మరో గుణపాఠం. ఇది విద్యార్థిని శివాని ఆత్మహత్య మొదటిది కాదు. కానీ, చివరిది అయ్యేలా మనమంతా కృషి చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పిల్లల అభిరుచిని, వారి లక్ష్యాన్ని గుర్తించకుండా, పరిగణలోకి తీసుకోకుండా తల్లిదండ్రులు చేసిన ఒత్తిడి ఆ చిన్నారి శివాని సూసైడ్ నోట్ లో స్పష్టంగా కనిపిస్తుంది. అల్లారు ముద్దుగా పెంచుకున్న కన్నబిడ్డను కోల్పోయిన ఆ తల్లిదండ్రుల ఆవేదన వర్ణించడం సాధ్యం కాదు ఓదార్చడం కూడా ఎవరి వల్ల కాదు. ఈ సంఘటనకు ఏ ఒక్క కళాశాల యాజమాన్యాన్నో, తల్లిదండ్రులనో నిందించడం సరికాదు. ప్రతీ ఒక్కరూ దీనిపై ఆలోచన చెయ్యాల్సిన అవసరం ఉంది. ప్రైవేటు రెసిడెన్షియల్ హాస్టల్ అనాధికారిక జైళ్లలా కాకుండా, ఆహ్లాదభరితంగా, అమ్మతత్వాన్ని అందించేలా ఉండాలని ఆకాంక్ష. కళాశాలల యాజమాన్యం, అధ్యాపకులు సైతం విద్యార్థుల అభిరుచిని మానసిక స్థితిని గ్రహించి తల్లిదండ్రులకు, పిల్లలకు అర్థం చేయించాల్సిన ఆవశ్యకత ఉంది. అవసరమైతే ప్రత్యేక కౌన్సెలింగ్ తరగతులను తీసుకొని వాళ్ళ మనోగతాన్ని పసిగట్టి ఇలాంటి దుర్ఘటనలు అరికట్టాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. విద్యార్థిని శివాని ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ, చిన్నారి తల్లిదండ్రులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను.

## తండా బాట కార్యక్రమంలో భాగంగా గడప గడపకు బీఆర్ఎస్ పార్టీ

రాయపర్తి ప్రభాతవార్త ఆగస్టు 3

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మాలయాపల్లి గ్రామం తెట్టే కుంట తండ గ్రామంలో, బానోత్ భీమ్లా నాయక్ ఇటీవల తండా పర్యటన లో ఉన్న శీశిశి ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి గారిని అడుగగా తక్షణమే స్పందించి ఈ రోజు వారి ఇంటికి వెళ్లి ఖిశీశిశి ఫౌండేషన్ఖి ఆధ్వర్యంలో ట్రై సైకిల్" ను అందించిన. శీశిశి ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి , మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, గారే నర్సయ్య, ఐత రామ్ చందర్ ఎంపీటీసీ పరిధి ఇంచార్జి చిలువేరు సాయి గౌడ్, శీశిశి ఫౌండేషన్ ప్రతినిధులు ..లేతకుల మధుకర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, ఐరెడ్డి వెంకట్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, లేతకుల మహేందర్ రెడ్డి, కోలా సంపత్, మండల పార్టీ నాయకులు కుందూరు యాదగిరి రెడ్డి, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్,



పోగులకొండ వేణు, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, ఐత కుమార్, ఐత రవి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, ఐత జంపి, పిరని వెంకన్న, పిరని రాజు, గారే నరేష్, గుండె రాకేష్, పిల్లి రమాకాంత్, స్థానిక నాయకులు అయిన దోకుడు దేవేందర్, వశపాక కుమారస్వామి, సంతోష్ , సోమ్లా, రాజు పార్టీ ముఖ్య నాయకులు, భారీ ఎత్తున కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం కావాలంటే ఉద్యోగులు ఏకం కావాలి

ఆగస్టు 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:తమ సమస్యలు పరిష్కారం కావాలంటే ఆర్టీసీలో ఉన్న క్రింది స్థాయి ఉద్యోగులందరూ ఏకమై సమావేశాలకు రావాలి అని తెలంగాణ జాతీయ మద్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. యూనియన్ నాయకులు ముందుకు రాకపోయినా ఆర్టీసీ లో ఉన్న క్రింది స్థాయి ఉద్యోగులు అందరూ ముందుకు వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయి అని అన్నారు. వెనకటికి ఒక సామెత ఉంది పిండి ఎంత ఉంటే రొట్టె అంత అవుతుందని అన్నట్లు, కార్మికులు సమావేశాలకు రాకుండా సమస్యలు పరిష్కారం అవుతాయనే ఆలోచనలో ఉన్నారని అన్నారు. కార్మికులు ఆ ఆలోచనలో ఉన్నంతకాలం సమస్యలు పరిష్కారం కావని అన్నారు. సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాలు ఏ పిలిపిచ్చిన ఆ పిలుపునిందుకొని వెళ్లి ఆ పిలుపుని విజయవంతం చేసినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రధానంగా 2021, 25 పేస్కేలు, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మికులపై పెంచిన పని భారం, యూనియన్ ల అనుమతి ఈ ప్రధాన డిమాండ్లపై పోరాటం చేస్తున్నామని అందుకు కార్మికులందరూ సహకరించాలని అన్నారు. పై డిమాండ్ల సాధనకు ప్రభుత్వంపై పోరాటం చేయాలంటే పెద్ద ఎత్తున కార్యక్రమం తీసుకోవాలని ఆ కార్యక్రమానికి కార్మికులందరూ ఏకతాటిపై వచ్చినప్పుడే ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు. త్వరలోనే కార్మికుల సమస్యలపై పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ఆ సమావేశానికి కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంత చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆదివారం వరంగల్ 1, వరంగల్ 2, హనుమకొండ డిపోలో పర్యటన చేసినట్టు తెలిపారు. డిపోల్లో ఉన్న కార్మికులను కలిసి త్వరలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నామని అందుకు మీ అందరి అండ ఉండాలని కార్మికులతో అన్నారు. యూనియన్లను పక్కనపెట్టి పోరాటంలో ఎవరు ముందుంటే వారికి సపోర్ట్ చేయాలని అన్నారు. కొంతమంది కార్మిక సంఘ నాయకులు రిటైర్ అయినా అధ్యక్ష , కార్యదర్శులుగా కొనసాగుతున్నారని, జేఏసీ ఏర్పాటు చేసే ఆలోచన అశ్వథామరెడ్డికి లేదని నాకు ఛైర్మన్ ఇస్తే నే జాక్ లో ఉంటానని ,రాజిరెడ్డికి అందరూ కలిస్తే జాక్ లో ఉంటానని, వి ఎస్ రావు ది అదే ధోరణి అని అందుకని ఎవరు పోరాటానికి ముందుకు వస్తే వారికి మద్దతు తెలపాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

# మల్టీపర్పసు వర్కర్ విధానం రద్దు చేయాలి

## పంచాయతీ సిబ్బందికి ఉద్యోగభద్రత కల్పించాలి చాగంటి వెంకటయ్య , రాగుల రమేష్ డిమాండ్

ఆగస్టు 03, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) జిల్లా అధ్యక్షులు పల్లె రామన్న అధ్యక్షతన జిల్లా మహాసభ టీఎన్జీవోస్ కార్యాలయంలో అలంకార్ లో జరిగింది. మాహాసభల సందర్భంగా వేయి స్తంభాల గుడి నుండి టీఎన్జీవోస్ భవన్ వరకు ర్యాలీ చేశారు. అనంతరం సిఐటియు జెండాను జిల్లా అధ్యక్షులు పల్లె రామన్న ఆవిష్కరించారు. ఈ మహాసభ కు ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, సిఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ లు హాజరై మాట్లాడుతూ.... గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రతినిత్యం గ్రామాలలో పారిశుద్ధం, మంచినీటి సరఫరా, విద్యుత్తు నిర్వహణ, ట్రాక్టర్ నిర్వహణ, డంపింగ్ యార్డ్ నిర్వహణ ప్రభుత్వ పథకాలలో సహకారం అనేక కార్యక్రమాలలో పాల్గొంటూన్న మరియు డెంగ్యూ మలేరియా కరోనా వంటి విపత్కర పరిస్థితులలో కూడా ప్రజల ప్రాణాలను కాపాడుతూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పారిశుద్ధ్య నిర్వహణ చేస్తున్న పంచాయతీ కార్మికుల పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వం "మట్టి పర్పస్ వర్కర్ విధానం" పేరుతో చాలా ఇబ్బందులు పెడుతున్నారని రాష్ట్రంలో అనేక జిల్లాలో ట్రాక్టర్ మరణాలు విద్యుత్ స్తంభాల పనుల నిర్వహణలో నైపుణ్యం లేని పనులు చేయడం వల్ల అనేక కార్మికులు చనిపోయారని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారము, పండుగ సెలవులు ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు ఈ మల్టీ పర్పస్ వర్కర్ విధానం పూర్తిగా రద్దు చేయాలని ప్రభుత్వానికి అనేకమార్లు చెప్పిన పెడచెవిన పెడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాల నిరసిస్తూ రాబోయే కాలంలో పోరాటాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. జిల్లాలో ఆన్లైన్లో పేర్లు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే ప్రస్తుతం కొనసాగుతున్న సిబ్బందిని ఆన్లైన్లో పేరునమోదు చేయాలని, పాత కేటగిరీలను పునరుద్ధరించాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలని అర్హులైన పంచాయతీ సిబ్బందికి ప్రమోషన్ కల్పించాలని పారిశుద్ధ్య కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అవకాశం కల్పించాలని ట్రాక్టర్ నిర్వహణ చేస్తున్న పంచాయతీ సిబ్బందికి గ్రామపంచాయతీ ద్వారానే డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలని ప్రమాదంలో మరణించిన కార్మికులకు ప్రస్తుత ఇస్తున్న పదివేల రూపాయలు 30 వేల రూపాయలకు పెంచాలని సంవత్సరానికి మూడు జతుల యూనిఫాంలు సరిపడా చెప్పులు సబ్బులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కార్మికులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలు అమలు చేయాలని, ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటమే సరైన మార్గమని అందుకు జిల్లాలోని కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభ లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బొట్ల చక్రపాణి జిల్లా కార్యదర్శి గబ్బెట. యాకయ్య, నాయకులు బండ సాంబయ్య, భోగం రమేష్, సుఖేందర్, కుమారస్వామి. సుశీల, కొత్తూరు ఏసేబు, సుందర్, రూప, పుల్ల రమేష్, కొడపాక రాజేష్, గుడ్డెం చిరంజీవి, మునగాల శ్రీనివాస్, బరిగల పూల, మాదాసి శోభ తదితరులు పాల్గొన్నారు.



ములుగు వార్త

# ఘనంగా స్నేహితుల దినోత్సవం

**స్నేహానికి అంతరాలు ఉండవు**

**కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం**

**సమాజ సేవకులకు అవార్డుల ప్రదానం**

**బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్ అధ్యక్షుడు పులి.దేవేందర్ ముదిరాజ్**

ములుగు జిల్లా బ్యూరో,ప్రభాత వార్త.

అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవ చేసిన వారికి అవార్డుల ప్రధానోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ గోపాలపూర్ లోని వెలాసిటీ జూనియర్ కాలేజీ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం పాల్గొన్నారు. అనంతరం బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ రామచంద్రం వివిధ రంగాల్లో సేవ చేసి బెస్ట్




ఫ్రెండ్ ఫౌండేషన్ అవార్డు పొందినవారికి అవార్డులు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక, సామాజిక అంతరాలు లేనిది స్నేహం అని చిన్నతనంలో తన చదువుకునే రోజుల్లో సైతం స్నేహితుల ఆర్థిక సాయంతోనే ఉన్నత విద్య ప్రవేశం పొందినట్లుగా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ చేసిన కార్యక్రమాలు బాగున్నాయని కొనియాడారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. స్నేహం అంటేనే పరస్పర సహకారమని, పరోపకారం ఉద్దేశంతోనే బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ స్థాపించినట్లుగా చెప్పారు. కొంతమందితో ప్రారంభమైన బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ వేలాదిగా విస్తరించడం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డులు ప్రధానోత్సవం చేసే స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందని అన్నారు. వెలాసిటీ కళాశాల చైర్మన్ కొండల్ రెడ్డి, కొండ్రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ.. సేవ చేయాలనే ఉద్దేశంతో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ స్థాపించడం అభినందనీయమని అన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దేవేందర్‌ఖని అభినందించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సమాజ సేవ చేసినవారికి బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఫౌండర్స్ వంతంగి భాస్కర్, వెలాసిటీ కరస్పాండెంట్ పొన్నం రాజు, బోనాల రమేష్, వి మధు, తాళ్ళ రవీందర్, పులి రంజిత్ గౌడ్, రాచమల్ల రాజేందర్, గోళ్ల నరేందర్, లోకుల రఘుపతి, ఏం పద్మ, టి.రజనీ, నళిని ప్రియ, వెలంగిని, సోమ నరసయ్య, శ్రీధర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, పులిపాక హరికృష్ణ, రాజు, అచ్చునూరి కిషన్, దుండిగల్ యాదగిరి, బోడ రంజిత్, ప్రభాకర్, గోనెల విజయేందర్, రాజకుమార్, నటరాజ్, నరేష్, వినోద్, రవి, చరణ్, రవికుమార్, సతీష్, మహ్మద్ రజాక్, తదితరులు పాల్గొన్నారు.

## టేకు కలప అక్రమ రవాణా చేస్తున్న వాహనాలు పట్టివేత

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం), ప్రభాత వార్త.




ములుగు జిల్లా వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఆదివారం తెల్లవారుజామున టేకు కలప అక్రమ రవాణాపై అటవీ శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు.నమ్మదగిన సమాచారం ఆధారంగా అప్రమత్తమైన అధికారులు, చత్తీస్గఢ్ ప్రాంతం నుండి రెండు వేర్వేరు పికప్ వాహనాల్లో టేకు దుంగలు తరలిస్తున్న దృశ్యాలను గుర్తించి, వాటిని అదుపులోకి తీసుకున్నారు.రామచంద్రపురం సమీపంలో ఒక వాహనం, వెంకటాపురం మండల కేంద్రంలోని శివాలయం వద్ద మరో వాహనాన్ని అధికారులు అడ్డగించారు. ఈ ఒక్కొక్క వాహనంలో ఎనిమిది టేకు దుంగలు లభ్యమయ్యాయి.స్వాధీనం చేసుకున్న కలప విలువ సుమారు 4 లక్షలకుపైగా ఉంటుందని వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శుద్దపల్లి వంశీకృష్ణ తెలిపారు. పట్టుబడిన వాహనాలను వెంకటాపురం ఫారెస్ట్ కార్యాలయానికి తరలించిన అధికారులు, ఈ అక్రమ రవాణాపై కేసు నమోదు చేసి,సంబంధిత నివేదికను ఫారెస్ట్ ఉన్నతాధికారులకు అందించారు. ఈ దాడిలో రామచంద్రపురం సెక్షన్ ఆఫీసర్లు, ఫారెస్ట్ బీట్ అధికారులు లక్ష్మయ్య, శేషు, బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు. పైడాకుల అశోక్


గోవిందరావుపేట ప్రభాతవార్త..



మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, ఆదివారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని సోమలగడ్డ రోడ్డు పరిధిలోఉన్న పి.ఎస్.ఆర్.గార్డెన్స్ యందు చల్వాయి గ్రామానికి చెందిన సూరపనేని సురేష్ కుమారుడు, భార్గవ్ వివాహ మహోత్సవ వేడుకలకు,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, గుండెబోయిన అనిల్ యాదవ్, పెండెం శ్రీకాంత్, పులుగుజ్జు వెంకన్న, తుమ్మల శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో,సి.సి. కెమెరాలను ప్రారంభించిన ఎస్. ఐ.

గోవిందరావుపేట ప్రభాతవార్త.



సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చుని ఎస్.ఐ. అచ్చు కమలాకర్ అన్నారు. పై అధికారుల ఆదేశానుసారం ఎస్.ఐ. సూచన మేరకు, గోవిందరావుపేట మండల కేంద్రంలో వ్యాపారులు శ్రీనివాస్, బాలాజీ ఫర్టిలైజర్స్ , రమణ, వంశీ ఫర్టిలైజర్స్ షాపు లో ఏర్పాటు చేసిన సీ.సీ. కెమెరాలను ఆదివారం ఎస్సై ప్రారంభించారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, మండలంలో నేర నియంత్రణ కొరకు వ్యాపారస్తులు కెమెరాలు పెట్టుకోవాలని,వారి షాపు పరిసరాలు కనిపించేలా , కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని, తెలిపారు, నేరాలను పరిష్కరించడంలో సీసీ కెమెరాలో, నమోదయిన దృశ్యాల ఆధారంగా నేరస్తులను గుర్తించడంతో పాటు, నేరం జరిగిన తీరును తెలుసుకోవడం సులభమవుతోంది అని అన్నారు. అదేవిధంగా చల్వాయి గ్రామంలో వ్యాపారస్తులందరూ తప్పకుండా తమ షాపుల ముందు సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పసర ఎస్.ఐ.కృతజ్ఞతలు తెలియజేశారు.

## అడవుల అభివృద్ధికి అటవి శాఖ చేయుత,,!!

**కూలిన చెట్ల అవరణ అంతా అభివృద్ధి పనులు**

**ప్రగతికి చేరతున్న మేడారం సమీప అడవులు**

**అహర్నిశలు కృషిచేస్తున్న ఇద్ద రు ఉన్నతాదికారులు**

**సిబ్బంది సేవలనుఅభినందిస్తు న్న ఉన్నాతాదికారులు**

**ఎనలేనివిధంగా ఎఫ్ ఆర్ ఓ అడవులపై దృష్టి.**

మేడారం ప్రభాతవార్త ఆగష్టు 03




అడవుల అభివృద్ధికి చేయుత నిచ్చేందుకు అటవీశాఖ చర్యలు చేపట్టింది. మేడారం సమీపంలోని అడవులు రెండెండ్ల కిందట ఇదే ఆగస్టు లో 30 తేదిన గాలి దుమారంతో కూడిన సుడిగాలి వచ్చి అడవులను కూల్చివేసిన విషయం విదితమే. అప్పటినుంచి అటవీశాఖ ఉన్నతాధికారులు ప్రణాళికలు రూపొందించారు. కూలిన చెట్లను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో అభివృద్ధి పనులు చేపట్టారు. చెట్లను పెంచుటకు పటిష్ఠమైన పనులు చేస్తున్నారు. డి ఎఫ్ ఓ ,,,ఎఫ్ ,డి ఓ పర్యవేక్షనలో రేంజర్ సిబ్బందితో ఎల్లవేళల విధులను నిర్వహిస్తున్నారు. కూలినచెట్ల చుట్టు చుట్టు పెన్సింగు వేయించడం, చెట్లను పర్యవేక్షణ, పరిశీలించుటకు, పెద్దది వాచ్ టవర్ ను నిర్మిస్తున్నారు. లక్షలాది రూపాయలను వెచ్చించి దీనిని ఏర్పాటు చేస్తున్నారు. అడవులు చిక్కబడి ఉన్నందున ఈ వాచ్ టవర్ ఎక్కిచూస్తె ఎటు 2, లేక 3 కిలోమీటర్ల దూరం పరిదిలో ఏమి జరుగుతున్నది. పరిశీలించవచ్చును. అంతెకాకుండా అడవుల్లోని చెట్లమద్యలో దారులు, మామూలు మట్టిరోడ్లను ఏర్పాటు చేస్తున్నారు,, ఈపనులను ఇద్దరు ఉన్నతాదికారులు పరిశీలిస్తున్నారు, రేంజర్ ఎల్లవేళల విదులను నిర్వహిస్తు పనులు చేపిస్తున్నారు అహర్నిశలు అడవుల అభివృద్ధి, వన్యప్రాణుల సంసరక్షణ, మొక్కల పెంపకం చెక్ పోస్టువద్ద ఉండటం పర్యవేక్షన చేస్తున్నారు, కూలిన అడవులు సంరక్షణలో మేడారం,,తాడ్వాయి,,వైల్డ్ లేఫ్ అదికారులు, సిబ్బంది కృసిని అటవీశాఖ రాష్ట ఉన్నతాదికారులు అభినందిస్తున్నారు. మేడారం సందర్శించిన సందర్భంగా మంత్రిసీతక్క, కలెక్టర్ దివాకర్ టి ఎస్ ,అదనపు కలెక్టర్ పరశీలించారు ప్రదానరోడ్డు నుంచి మేడారం సమీపం వరకు కూలిన అడవుల పరిరక్షణ చేయడం, ఎల్లవేళల రోడ్డువెంబి విదులు నుర్వహిస్తూ, కనిపించడం, ఎండి,వాన అనకుండా పర్యటించడం చూసి అభినందనలు తెలిపుతున్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న డీసీఎం పట్టివేత

ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్ట్ 3:

అక్రమ ధనార్జనే ధ్యేయంగా, ఏ లాంటి అనుమతులు లేకుండా అక్రమంగా జంపన్న వాగు నుండి ఇసుకను డీసీఎం ద్వారా అక్రమరవాణా చేస్తూ పోలీసులకు చిక్కిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది ఎస్సై రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఇసుకఅక్రమంగా తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఆదివారం ఉదయం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా , టీజీ 12 ఆర్ 4838 నెంబర్ గల డీసీఎం వాహనం



ఇసుకను అక్రమంగా తరలిస్తుండడంతో పట్టుకొని వాహన డ్రైవర్ ఎండి జహీర్ ఎండి వహీద్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పట్టుకున్న వాహనాన్ని వే బ్రిడ్జి ద్వారా తూకం వేయించగా డీసీఎం లో 14 టన్నుల ఇసుక ఉందని దాని విలువ సుమారు 6000 రూపాయలు ఉంటుందని ఎస్సైతెలిపారు. గత కొంతకాలంగాజంపన్న వాగు నుంచి ఇసుకను అక్రమంగా రాత్రివేళల కూలీల ద్వారా డీసీఎం లోకి లోడింగ్ చేసి జహీర్ మరియు అతని బంధు అయినా సద్దాం హుస్సేన్ తో కలిసి హనుమకొండకు తరలించి లాభాలు గడుస్తున్నారన్నారు.. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఏ లాంటి అక్రమాలకు పాల్పడిన సహించే ది లేదని ,అక్రమార్కుల గురించి పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా ప్రజలకు సూచించారు. పి ఎస్ ఐ నరేష్, ఆర్ఎస్ఐ అన్వేష్ ,కార్తీక్ పిసి అజయ్, విక్రమ్, హరీష్, ధ్రువ గోపి పాల్గొన్నారు.

# మేళ్లచెరువులో రూ.97 లక్షల ఉపాధి పనులు

మేళ్లచెరువు ఆగష్ట్ 3 ప్రభాతవార్త

స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024..25 కాలంలో జరిగిన పనుల గురించి సోషల్ ఆడిట్ సామాజిక తనిఖీ బృందం ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ఉపాధి నిధుల ద్వారా జరిగిన రూ.97 లక్షల 37 వేల పనులను ప్రజలకు వివరించారు. ఎర్రగట్టుతండాలో జరిగిన గ్రామసభలో రూ.10 లక్షల 60వేల ఉపాధి పనులను ప్రజలకు వివరించారు. మంగలికుంటతండలో జరిగిన గ్రామసభలో



రూ.18 లక్షల 28వేల ఉపాధి పనులను ప్రజలకు వివరించారు. కప్పలకుంటతండాలో జరిగిన గ్రామసభలో రూ.21 లక్ష 7వేల ఉపాధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సభలలో ఉపాధి హామీ అడిషనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కన్నెకంటి శైలజ,ఇంజనీరింగ్ కన్సల్టెంట్ అల్లుబెల్లి స ందీప్‌రెడ్డి,ఎస్ఆర్‌పి కోలపాక సురేంద్రబాబు,గ్రామ కార్యదర్శులు మహ్మద్ అబ్దుల్ ఫరీద్,షేక్ మోసిన్,బాణోతు సునిత,కొత్త ఉపేందర్,రాంబాబు,కృష్ణవే ణి,అశ్విని,డీఆర్పీలు తిరుపతయ్య, నీరజ,అఖిల్,తేజశ్రీ, శ్రీలత,వీరలక్ష్మి, వంశీ,శిరీష,నవీన్‌తోపాటు గ్రామ పంచాయితీల సిబ్బంది,ఉపాధి హామీసిబ్బంది,మా జీ ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్‌లో సమస్యలు అడిగి తెలుసుకున్న ప్రభుత్వ విప్

రాజాపేట ఆగస్టు 3 ప్రభాతవార్త

పేరుకు ఇండ్లు ఇచ్చినట్టు కాదు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు అందరూ గృహప్రవేశం చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం ఉదయం ఏడు గంటలకు రాజపేట మండల కేంద్రంలోని రజక కాలనీ, ఎస్సీ కాలనీ, నమిల చౌరస్తా, అన్ని వాడలలో ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. రాజపేట పట్టణంలో 40 ఇండ్లు మంజూరు కాగా 34 మంది లబ్ధిదారులు పనులు



ప్రారంభించారని అందులో ఒకరికి బేస్మెంట్ బిల్లు రాగా మరో 14 మంది లబ్ధిదారులకు వారం రోజుల్లో బిల్లు రానున్నట్లు సెక్రటరీ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేకు వివరించారు. మార్నింగ్ వాక్ చేసి పలువురిని ఆప్యాయంగా పలకరించారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష ్యం అని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. రాజపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తెలుసుకుని చీపురు పట్టి ఊడ్చి, డ్రైనేజీలో చెత్త తీశారు. మహిళా సంఘాలలో లక్ష రూపాయలు ఇండ్ల లబ్ధిదారులకు రుణం తక్షణమే మంజూరు చేస్తున్నామని బిల్లు మంజూరు అయినప్పుడు 20,000 రూపాయలు కట్ అవుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తున్న లబ్ధిదారులను కలిసి పురోగతి ఎక్కడ వరకు వచ్చిందో తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మెటీరియల్ అమ్మాలని సూచించారు. సిమెంట్ ఇటుకలు తయారు చేస్తున్న కేంద్రాన్ని పరిశీలించి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు తక్కువ ధరలకు సప్లై చేయాలని కోరారు. రాజపేట మండల కేంద్రంలో ఉన్న పంచాయతీ కార్మికుల సమస్యలు తెలుసుకుని వారు చేస్తున్న పనిని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేశారు. ప్రతి నిత్యం



వారు, గ్రామప్రజలు బాగుండాలని, వాతావరణం బాగుండాలని చేస్తున్న సేవను గుర్తు చేస్తూ గ్రామపంచాయతీ చీపురు పట్టుకొని చెత్త ఉడ్చారు. గ్రామపంచాయతీ కార్మికులకు కూడా ఈ ప్రభుత్వం మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిందని నిర్మాణం జరుగుతున్న ఇంటిని పరిశీలించారు. అదేవిధంగా వారికి 50 బస్తాల సిమెంటును అందజేస్తామని హామీ ఇచ్చారు. దసరాలోపు గృహప్రవేశాలు చేస్తే పట్టుబట్టలు యాటపోతు ఇస్తానని అన్నారు. నమిల చౌరస్తాలో అశోక్ టీ స్టాల్ వద్ద చాయి పెడుతూ ఉదయం 5 గంటలకు నేనే చాయ్ పెట్టుకుని తాగి మార్నింగ్ వాక్ చేసే వాడిని అని ఐలయ్య ఆహ్లాదపరిచారు. మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి అల్పాహారం ఏర్పాటు చేశారు. ప్రజలతో కలిసి బీర్లు ఐలయ్య అల్పాహారం చేశారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వెంట రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడోత్తు విఠల్ నాయక్, నమిల కేదారి గౌడ్, గౌటే లక్ష ్మణ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు మీడియా ఇన్చార్జి ఇంజ నరేష్, పెద్దోళ్ల ప్రభాకర్, ఆడెపు శ్రీశైలం, ఆకిరెడ్డి రమేష్ అంకతి రమేష్, రాపాక తిరుపతి, బొంత సుధాకర్, పాండవుల బసవరాజ్ గౌడ్, చల్లూరు బాల నర్సయ్య, రేగు సిద్ధులు, రఘునాథపురం అధ్యక్షులు రమేష్, భద్రయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్, కొత్తజాల పాండు, రావుల హరిబాబు రేణిగుంట అధ్యక్షులు బొద్దుల నగేష్, రేణిగుంట కొక్కొండ సిద్దులు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు...పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్ మంజూరీకై వినతి: రాజపేట పట్టణ కేంద్రంలో3వ వాడ కట్టు పద్మశాలి సంఘం కమ్యూన్టి హాల్ మంజూరి కోసం ఆలేరు ప్రభుత్వ విప్ ఎంఎల్‌ఏ బీర్ల ఐలయ్య కు వినతి పత్రాన్ని అందజేశారు. అందుకు కోసంసానుకూలంగా స్పదించిన ఎంఎల్‌ఏ మంజూరు చేస్తా అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పద్మ శాలి మూడో వాడకట్టు సభ్యులు పెంట రమేష్,బల్లకృష్ణ గర్దాస్ శ్రీశైలం పెంట సత్యనారాయణ బెంగాల్దాస్ హరిబాబు కొంక భాస్కర్ సన్నపురి నర్సింహులు



తదితరులుపాల్గొన్నారు. ఫ్రెండ్షిప్ డే వేడుకలు : అన్ని బంధాల కన్నా.. స్నేహ బంధమే మిన్న : ఇంజ మహేష్ మాది యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం,.. కల్వపల్లి గ్రామంలో, చర్చి భూమి పూజ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన, ప్రభుత్వ విప్పు, ఆలేరు శాసనసభ్యులు బిర్లా ఐలయ్య స్నేహితుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలయ్య స్వయంగా ఫ్రెండ్షిప్ బాండును బట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, ఎం ఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కొండపల్లి సురేష్ మాదిగ, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు... నిమిలా మహేందర్ గౌడ్, కంటెస్టెంట్ జెడ్పిటిసి, బుడిగ పెంటయ్య గౌడ్, ఆలేరు యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, ఇంజ నరేష్, కాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు, కాకళ్ళ శ్రీకాంత్, ఇంజశ్రీ రాములు, ఇంజస్ట్ స్టీవెన్, ఎస్సీ సెల్ మండల నాయకులు... కలకుంట్ల సంపత్, బాపట్ల రాజు తదితరులు పాల్గొన్నారు. మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి విజ్ఞప్తి మేరకు మిల్క్ చిల్లింగ్ సెంటర్ భవనం రిపేర్ల కోసం నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కోరగా త్వరలోనే నిధులు మంజూరీ చేస్తానని హామీ ఇచ్చారు.

# తెలంగాణ ఐకాన్ అవార్డ్ పొందిన జర్నలిస్ట్ కోలా నాగేశ్వరరావు



హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 3 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన టియుడబ్ల్యుజె యూనియన్ జిల్లా అధ్యక్షుడు, జర్నలిస్ట్ కోలా నాగేశ్వరరావుకు శనివారం రాత్రి హైద్రాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ సాంస్కృతిక శాఖ సావిత్రిభాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారతదేశ స్వాతంత్ర దినోత్సవాల సందర్భంగా కవి సమ్మేళనం కార్యక్రమంలో తెలంగాణ తల్లి ఐకాన్ అవార్డును మాజీ స్పీకర్, ప్రస్తుత శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి అందజేశారు.ఈ సందర్భంగా సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ సమాజ సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో జర్నలిస్ట్ సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని, ప్రభుత్వ పథకాలు అందించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో పూలే ఫౌండేషన్ చైర్మన్ బోయ గోపి,విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు చీకూరి లీలావతి,బిసి సంఘం నాయకులు ఉప్పు సత్యనారాయణ, బాలకృష్ణ, పరమేశ్వరి, నామోజి,నవిత, భాగ్యమ్మ ,నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత సత్సంగం కార్యక్రమం




హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 3 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో భగవద్గీత సత్సంగ కార్యక్రమం ఆదివారం పట్టణంలోని వాసవిభవనంలో నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో భాగంగా భగవద్గీతలోని 3వ అధ్యాయాన్ని వైదిక మత గురువులు భక్తులకు వివరించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా సిఐ జి.చరమం దరాజు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చిల్లంచర్ల ఆనంద్,మట్టపల్లి వెంకట నా రాయణ, పొలిశెట్టి లక్ష్మినరసింహారావు,ఆరేటి వెంకటలక్ష్మి,గణేష్, గోపి,నాగేశ్వరరావు,భక్తబృందం పాల్గొన్నారు.

# ఘనంగా స్నేహితుల దినోత్సవం

మునగాల ఆగస్టు 3 ప్రభాతవార్త

మునగాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మిత్రులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకోవడంతోపాటు ఫ్రెండ్షిప్ బ్యాండ్లను కట్టుకోవడం జరిగింది. అన్ని బంధాల్లో కెల్లా స్నేహబంధం గొప్పదని తెలిపారు. ఆపదలో మిత్రుని యొక్క ధైర్యం ఎంతగానో మనోధైర్యాన్ని కల్పిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ స్నేహితులను కలిగి ఉంటే వారి యొక్క ఆయుష్ ప్రమాణాలు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. మానవ జీవితంలో స్నేహ కొనసాగింపు గొప్పదన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో ఎన్ని ఆటుపోటులు ఉన్నప్పటికీ మిత్రుల కోసం సమయాన్ని వెచ్చించాలన్నారు. మండల వ్యాప్తంగా ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు సోషల్ మీడియాలో భారీగా తెలుపుకున్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మునగాల ఆగస్టు 3 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200809 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారము పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గురువుల ప్రోత్సాహం, చక్కటి విద్యా బోధనతో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగామని మంచి భవిష్యత్తును పొందగలిగామని పూర్వ విద్యార్థులు అన్నారు. గురువుల సేవలను ఎన్నటికీ మర్చిపోలేమన్నారు. వారి విద్యా బోధన జీవితాలకు గట్టి పునాది వేసింది అన్నారు. తమ శిష్యులు మంచి స్థాయికి ఎదగాలని కోరుకున్న ఉపాధ్యాయులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గురువులు జెట్టి. రామిరెడ్డి, సామినేని .శ్రీనివాస్, పోటు .నరసింహారావు, బ్రహ్మానందం, మధుసూదన్ రెడ్డి, నాగరాజు లను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశాలు ఆనాటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎంతో క్రమశిక్షణతో చదువుకున్న ఫలితంగానే మంచి భవిష్యత్తు పొందగలిగారు అన్నారు. మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



జలపాతం వద్ద సందర్శకులు

## భీమునిపాదం వద్ద సందర్శకుల సందడి

గూడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త

మండలంలోని సీతానాగారం శివారు కొమ్ముల‌వంచ అటవీప్రాంతంలో ఉన్న భీమునిపాదం జలపాతం వద్ద సందర్శకుల రద్దీ కొనసాగుతూనే ఉంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు జాలువారుతున్న జలపాతం అందాలను వీక్షించేందుకు వివిధ ప్రాంతాల నుండి సందర్శకులు తరలివస్తున్నారు. ఇటీవల భారీ వర్షం కురిసిన రోజుల్లో జలపాతం ఉధృతంగా జాలువారగా ఆ సమయంలో సందర్శకుల తాకిడి ఎక్కువగా కనిపించింది. మళ్లీ వర్షాలు తగ్గుముఖం పట్టడంతో జలపాతం ఉధృతి కూడా కొంత తగ్గింది. అయినప్పటికీ ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన సందర్శకులు జలపాతం వద్ద సందడి చేసారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కార్యవర్గం ఎన్నిక

కాటారం, ఆగస్టు 3, ప్రభాతవార్త



లంబాడి హక్కుల పోరాట సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఆదివారం జిల్లా, మండల శాఖ కమిటీలను రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ నియామక పత్రాలను అందజేశారు. జిల్లా అధ్యక్షులు ముక్లోతో శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా మలహర్ మండలం అడువాలపల్లి గ్రామానికి చెందిన హాట్కర్ అక్కిరాం నాయక్‌ను ఎన్నుకొని నియామక పత్రాన్ని అందజేశారు. అలాగే భూపాలపల్లి మండల అధ్యక్షునిగా దూదేకులపల్లి గ్రామానికి చెందిన లావుడియా తిరుపతి నాయక్‌ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. మలహర్ మండలం అధ్యక్షుడిగా అజ్మీర సమ్మయ్య నాయక్‌ను, భూపాలపల్లి పట్టణ అధ్యక్షునిగా నునావత్ రాజు నాయక్ ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో అజ్మీర ధరంసింగ్ నాయక్, లావుడియా భాస్కర్, హట్కర్ పంతులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన దాతలు

చెన్నారావుపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో మృతుని కుటుంబానికి దాతలు అండగా నిలిచారు. గ్రామానికి చెందిన కార్మికుడు కందికొండ రాజు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి విషాదంతో నిండిపోయింది. కాగా ఇందుకు పలువురు దాతలు ముందుకు వచ్చారు. ఖానాపురం వైన్స్ షాపు తరుపున రూ.12వేలు, అతని మిత్రులు తరుపున రూ.28వేలు కలిపి మొత్తం 40వేల రూపాయలు వసూలు చేశారు. అట్టివాటిని మృతుని పెద్ద కుమార్తె పేరా పోస్టాఫీసులో డిపాజిట్ చేసిన పత్రాన్ని ఆదివారం బాధిత కుటుంబానికి అందిచి మనోధైర్యాన్ని కల్పించారు. కాగా స్పందించి ముందుకు వచ్చిన దాతలకు కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.

# గ్రామీణ వైద్యుడు..ఆపదలో ఉన్నవారికి ప్రాణదాత

**-25 సంవత్సరాలుగా గ్రామీణ వైద్య వృత్తి**

**-ఇప్పటికి 22 పర్యాయాలు రక్తదానం**

**-ఆదర్శంగా నిలుస్తున్న కత్తిస్వామిగౌడ్**

చెన్నారావుపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త

కులం, మతం, ప్రాంతం, ధనిక, పేద, అనే తేడా లేకుండా ఓ గ్రామీణ వైద్యుడు ఆపదలో ఉన్న వారికి ఎలాంటి స్వార్థ్యం లేకుండా ఉచితంగా రక్తాన్ని అందిస్తూ ప్రాణదాతగా ఉండి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న తీరు మండలంలోని పాపయ్యపేట గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన కత్తిస్వామిగౌడ్ అనే యువకుడు ఇదే గ్రామంలో సీనియర్ గ్రామీణ వైద్యుడైన స్వర్గీయ ఉప్పరి వెంకటేశ్వర్లు వద్ద శిక్షణ పొందారు. దీంతో నేటికి 25 సంవత్సరాలుగా గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్నారు. కుటుంబ జీవనం కోసం వృత్తిచేపట్టిన పేదల నుండి, రోగుల నుండి అంతగా ఆశించక ప్రాథమిక దశలోనే చికిత్సలు అందిస్తున్నారు.

**-22 పర్యాయాలు రక్తదానం....**





చిన్నపాటి దెబ్బలకే అయ్యో రక్తం పోతుందని గాబరపడే నేటి రోజుల్లో ఇందుకు భిన్నంగా గ్రామీణ వైద్యులు నిరంతరంగా రక్తదాం అందిస్తున్నాడు. ఎలాంటి ఫలితం ఆశించకుండా 25 సంవత్సరాల గ్రామీణ వైద్య సేవల్లో ఇప్పటికే 22 పర్యాయాలు రక్తదానం చేసి పలువురికి ప్రాణదాతలుగా నిలిచాడు. ఆపదలో ఉన్నామని విషయం అందగానే తాను ఎక్కడికైనా వెళ్లి ఉచితంగా రక్తాన్ని అందిస్తున్నారు. అంతేగాక పాపయ్యపేట గ్రామంలో సైతం రక్తదానం, వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. సహజంగా ఒక్కసారి రక్తం ఇచ్చారంటే వైద్యుల సూచన మేరకు మూడు నెలలు వేచి ఉండాల్సింది కాని అలాంటిది స్వామి అడిగిందే తడువుగా వారానికి రెండు సార్లు సైతం రక్తదానం చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. కాగా రక్తదానం అందిస్తున్న స్వామిని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఎంతో మంది అభినందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడని పేర్కొంటున్నారు.

**-ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని ఆదుకోవడం ఎంతో సంతృప్తి....**

కాగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తాన్ని అందించడంలోనే ఎంతో సంతృప్తి ఉంటుందని గ్రామీణ వైద్యుడు స్వామిగౌడ్ ప్రభాతవార్తతో పేర్కొన్నాడు. తానే కాకుండా తనతో పాటు గ్రామాల్లో రక్తదానం చేసేందుకు యువకులను, విద్యార్థులను సైతం ప్రోత్సహిస్తున్నామన్నారు. తన శక్తిమేరా ఇక ముందు కూడా రక్తదానం అందిస్తూనే ఉంటానన్నారు.

# ఆధునిక కాలానికి తగినట్లుగా విద్య ఉండాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రస్తుతం నడుస్తున్న సాంకేతిక యుగానికి తగ్గట్లుగా విద్యారంగం కూడా మారాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం అలోచించి విద్యారంగాన్ని ప్రక్షాళన చేసి నేటి ఆధునిక కాలానికి తగ్గట్లు విద్యా ఉండాలని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్సీని పరిచయం చేసిందని దీనిని జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పూర్తి స్థాయిలో ఉపయోగించుకునేలా వివిధ కార్యక్రమాలను చేపడుతున్నట్టు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంప్రదాయ బోధన పద్ధతుల్లో తరగతి గదిలో ఉన్న ప్రతివిద్యార్థికి ఒకే విధంగా బోధన ఉంటుంది కానీ ప్రతి విద్యార్థి అభ్యాస శైలి వేరుగా ఉంటుందని కొందరికి విజువల్ లెర్నింగ్ బాగా నచ్చుతుంటే, మరికొందరికి ఆడియో లేదా ప్రాక్టికల్ పద్ధతులు నచ్చుతాయన్నారు. ఇలాంటి సమయంలో ఎఐ ఆధారిత విద్యా ప్రతీవిద్యార్థికి ప్రత్యేకమైన అభ్యాస పద్ధతులను అందిస్తాయని ఇవి వారి బలహీనతలు, శక్తిమంతమైన అంశాలను విశ్లేషించి, దానికి తగిన అభ్యాస మార్గాన్ని సూచిస్తాయన్నారు. కృత్రిమ



మేధస్సు మానవ మేధస్సును ప్రేరేపిస్తుందని, స్మార్ట్ కంటెంట్ సాంప్రదాయ బోధనా పద్ధతులను విప్లవాత్మకంగా మార్చడమే కాకుండా, మొత్తం అభ్యాస ప్రక్రియ ప్రాధాన్యతను అలాగే ఇంటరాక్టివిటీని మరింత పెంచుతుందన్నారు. పాఠశాలల్లో తెలివైన ఎఐ సాంకేతికతను చేర్చడం వల్ల ఉపాధ్యాయులు సమయం తీసుకునే పనులను ఆటోమేట్గా చేయడం ద్వారా విద్యార్థులు తమ కేరిర్ పైన దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. గమ్యంలేని ప్రయాణం, లక్ష్యం లేని శ్రమ అన్నీ వృథా ఈ వాక్యం జీవిత సత్యాన్ని ప్రతిబింబిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. స్ఫూర్తి పథం కేవలం విద్యా కార్యక్రమం కాదని ఓ విద్యార్థి జీవిత మార్గదర్శకం! అని కలెక్టర్ అన్నారు.

# నకిలీ వైద్యులపై కేసు నమోదు

నెక్కొండ, ఆగస్టు 3, ప్రభాతవార్త

మండల కేంద్రం నెక్కొండ పోలీస్ స్టేషన్ లో ముగ్గురు నకిలీ వైద్యులపై ఎన్ఎంసి, టిఎస్ఎంపిఆర్ చట్ట ప్రకారం కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎం.మహేందర్ తెలిపారు. నెక్కొండ రైల్వే స్టేషన్ ఎదురుగా అనదికారికంగా హాస్పిటల్ వలె బెడ్స్ ఏర్పాటు చేసి ఎటువంటి అర్హతలు లేకుండా ఆదర్శ వైద్యులు అని పేర్కొంటూ, ప్రజలను మోసం చేసి రిజిస్టర్డ్ వైద్యుల వలె అల్లోపతి వైద్యం నిర్వహిస్తున్న లావణ్య ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఎం.రమేష్, రుద్ర ఫస్ట్ ఎయిడ్ సెంటర్ బి.రవి, అమ్మ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ డి.అశోక్ అనే ముగ్గురు నకిలీ వైద్యులను తెలంగాణ మెడికల్ కౌన్సిల్ అధికారులు గత నెల జరిగిన తనిఖీ లలో గుర్తించారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డా డి. లాలయ్య కుమార్, చైర్మన్ డా కె. మహేష్ కుమార్‌ల ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ప్రథమ చికిత్స కేంద్రం ముసుగులో అశాస్త్రీయ పద్ధతులలో ఇష్టంవచ్చిన ఆంటీబయోటిక్, స్టేరాయిడ్, నొప్పి ఇంజెక్షన్స్ వేయడం, ల్యాబ్ టెస్ట్ లు నిర్వహించడం, సెలైన్లు పెట్టడం, హాస్పిటల్ వలె బెడ్స్ ఏర్పాటు చేసి ప్రజలను మోసం చేసి, ప్రజారోగ్యం దెబ్బతీసే వారిపై చట్ట పరమైన చర్యలు తీస్కుంటామని టీజీఎంసీ పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డా వి. నరేష్ కుమార్ తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నకిలీ వైద్యుల వద్దకు వెళ్లి ఆరోగ్యం పాడు చేసుకోవద్దని, నకిలీ వైద్యుల పైన సమాచారం 91543 82727 నెంబర్‌కి వాట్సాప్ ద్వారా ఇవ్వాలని తెలిపారు.

# పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల బకాయిలు వెంటనే చెల్లించాలి

## ఉపాధ్యాయ మాజీ

## ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి




*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల యొక్క రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని నల్గొండ ఖమ్మం వరంగల్ మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన టీఎస్ యుటిఎఫ్ హసన్పర్తి మండల అధ్యక్షురాలు , హసన్పర్తి మండలం నిరూప్ నగర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తూ పదవి విరమణ పొందిన అడికే శోభారాణి పదవి విరమణ సన్మాన సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి టీఎస్ యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షురాలు రమాదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల యొక్క రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో రిటైర్ అయిన ఉపాధ్యాయులు మానసిక ఆందోళన చెందుతున్నారని ప్రభుత్వం తక్షణం రిటర్మెంట్ బెనిఫిట్స్ విడుదల చేయాలని అన్నారు. అలాగే ఉద్యోగ ,ఉపాధ్యాయుల యొక్క పెండింగ్లో ఉన్న కరువు బత్యాలను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని పాఠశాలల్లో ప్రభుత్వం ఫ్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలని, పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన శోభారాణి ని ఘనంగా సన్మానించారు.: ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి కిరణ్ కుమార్, టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవీందర్ రాజు, పెండెం రాజు హసన్పర్తి మాజీ ఎంఈఓ రామ్ కిషన్ రాజు, పౌరస్పందన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధే శ్యామ్ , ఆల్ పెన్షనర్స్ రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ జనరల్ తూర్పాని సీతారాం, టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ జ్యోతి, రాజారాం, పిఆర్టియు అసంపర్తి మండలం హసన్పర్తి మండల ప్రధాన కార్యదర్శి మధుకర్ రెడ్డి ,టిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్, టిఎస్ యుటిఎఫ్ కార్యదర్శులు సిహెచ్ లింగారావు, సిఎస్ఆర్ మల్లిక్, తదితరులు పాల్గొన్నారు.

# మల్టీపర్పసు వర్కర్ విధానం రద్దు చేయాలి

## పంచాయతీ సిబ్బందికి

## ఉద్యోగభద్రత కల్పించాలి

## చాగంటి వెంకటయ్య ,

## రాగుల రమేష్ డిమాండ్




*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) జిల్లా అధ్యక్షులు పల్లె రామన్న అధ్యక్షతన జిల్లా మహాసభ టీఎన్జీవోస్ కార్యాలయంలో జరిగింది. మాహసభల సందర్భంగా వేయి స్తంభాల గుడి నుండి టీఎన్జీవోస్ భవన్ వరకు ర్యాలీ చేశారు. అనంతరం సిఐటియు జెండాను జిల్లా అధ్యక్షులు పల్లె రామన్న ఆవిష్కరించారు ఈ మహాసభ కు ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, సిఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ లు హాజరై మాట్లాడుతూ.... గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రతినిత్యం గ్రామాలలో పారిశుద్ధం, మంచినీటి సరఫరా, విద్యుత్తు నిర్వహణ, ట్రాక్టర్ నిర్వహణ, డంపింగ్ యార్డ్ నిర్వహణ ప్రభుత్వ పథకాలలో సహకారం అనేక కార్యక్రమాలలో పాల్గొంటూన్న మరియు డెంగ్యూ మలేరియా కరోనా వంటి విపత్కర పరిస్థితులలో కూడా ప్రజల ప్రాణాలను కాపాడుతూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పారిశుద్ధ్య నిర్వహణ చేస్తున్న పంచాయతీ కార్మికుల పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వం “మల్టీ పర్పస్ వర్కర్ విధానం“ పేరుతో చాలా ఇబ్బందులు పెడుతున్నారని రాష్ట్రంలో అనేక జిల్లాలో ట్రాక్టర్ మరణాలు విద్యుత్ స్తంభాల పనుల నిర్వహణలో నైపుణ్యం లేని పనులు చేయడం వల్ల అనేక కార్మికులు చనిపోయారని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారము, పండుగ సెలవులు ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు ఈ మల్టీ పర్పస్ వర్కర్ విధానం పూర్తిగా రద్దు చేయాలని ప్రభుత్వానికి అనేకమార్లు చెప్పిన పెడచెవిన పెడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాల నిరసిస్తూ రాబోయే కాలంలో పోరాటాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. జిల్లాలో ఆన్లైన్లో పేర్లు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే ప్రస్తుతం కొనసాగుతున్న సిబ్బందిని ఆన్లైన్లో పేరునమోదు చేయాలని, పాత కేటగిరీలను పునరుద్ధరించాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా కల్పించాలని అర్హులైన పంచాయతీ సిబ్బందికి ప్రమోషన్ కల్పించాలని పారిశుద్ధ్య కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అవకాశం కల్పించాలని ట్రాక్టర్ నిర్వహణ చేస్తున్న పంచాయతీ సిబ్బందికి గ్రామపంచాయతీ ద్వారానే డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలని ప్రమాదంలో మరణించిన కార్మికులకు ప్రస్తుత ఇస్తున్న పదివేల రూపాయలు 30 వేల రూపాయలకు పెంచాలని సంవత్సరానికి మూడు జతుల యూనిఫాంలు సరిపడా చెప్పులు సబ్బులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కార్మికులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలు అమలు చేయాలని, ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటమే సరైన మార్గమని అందుకు జిల్లాలోని కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభ లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బొట్ల చక్రపాణి జిల్లా కార్యదర్శి గబ్బెట. యాకయ్య, నాయకులు బండ సాంబయ్య భోగం రమేష్ సుఖేందర్ గారి కుమారస్వామి సుశీల కొత్తూరు ఏసేబు సుందర్ రూప పుల్ల రమేష్ కొడపాక రాజేష్ గుడ్డెం చిరంజీవి మునగాల శ్రీనివాస్ బరిగల పూల మాదాసి శోభ పాల్గొన్నారు.

# నేడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలంలోని దామెర గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ ఉందని దళిత నాయకులు రాజకీయ నాయకులు మేధావులు రచయితలు మీడియా మిత్రులు అధికార ప్రతినిధులు హాజరై మహాత్ముని ఆశాయ సాధన కోసం పాటుపడి విగ్రహావిష్కరణకు హాజరుకావాలని ఈ సందర్భంగా .అధ్యక్షులు గుర్రపు శ్రీనివాసు ఈ సందర్భంగా మీడియాతో వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేడు ఆవిష్కరణ ఉన్నందున ప్రతి ఒక్కరూ హాజరై సమావేశానికి హాజరుకావాలని ఈ సందర్భంగా వారు అన్నారు.... ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అంబేద్కర్ వాదులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# భద్రకాళి ఆలయానికి జైల్ల శాఖ డైరెక్టర్ సౌమ్య మిశ్రా

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని ఆదివారం తెలంగాణా జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్యా మిశ్రా, ఐ.పి.ఎస్ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన సౌమ్యామిశ్రా కు ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో సౌమ్యామిశ్రా వెంట వరంగల్ డిజిపి శుభం ప్రకాష్, ఐ.పి. ఎస్ తదితర పోలీసు అధికారులున్నారు. శ్రావణ మాసం ఆదివారం కావడంతో భక్తులు అమ్మవారి దర్శనమునకు పోటెత్తారు.

# భూవివాదంలో పరస్పర ఘర్షణ

## సిసి కెమెరాలు ధ్వంశం చేసి కబ్జా

## కిరాయి వ్యక్తులతో స్థలం చదును

## ప్రత్యర్థులు అడ్డుకోవడంతో ఘర్షణ

## ఘటనా స్థలానికి స్థానిక పోలీసులు

*వరంగల్ క్రైం ఆగష్టు 3 ప్రభాతవార్త*

నగరంలో భూమికి రెక్కలు రావడంతో రోజు రోజుకు భూ కబ్జాదారులు పెరిగిపోతున్నారు. కిరాయి వక్తులను తీసుకువచ్చి భాధితులను భయ బ్రాంతులకు గురి చేస్తున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే ఖిలవారంగల్ మండలం బొల్లికుంట గ్రామంలో చోటు చేసుకుంది. వరంగల్ జిల్లా ఖిలవారంగల్ మండలం బొల్లికుంట గ్రామంలో ఆదివారం ఉదయం ఓ స్థలం విషయంలో దాడి ప్రతీ దాడులకు దారి తీసింది. వంద మంది కిరాయి వ్యక్తులతో జేసీబీ డోజర్ తో స్థలాన్ని చదును చేయడానికి ప్రయత్నించారు. అడ్డుకోడానికి వచ్చిన బాధితులను అక్కడ ఉన్న వారిని ఇష్టం వచ్చినట్లు కొట్టి చంపుతామని బెదిరింపులకు పాల్పడ్డారు. స్థలానికి సంబంధించిన సీసీ కెమెరాలను ధ్వంసం చేసి హార్డ్ డిస్క్ ని తీసువెళ్లడంతో పాటు ఇంటిని కూల్చారు. ఎవరైనా అడ్డు వస్తే వాళ్ళకి ఇదే గతి పడుతుందని మారనాయుధాలతో కర్రలతో బెదిరిస్తూ భయానక వాతావరణాన్ని సృష్టించారు. ఇంతలో గ్రామస్థులు ఏకమై ఘటనా స్థలానికి వెల్లి పోలీస్ వారికి సమాచారం అందించగా ఘటనా స్థలానికి స్థానిక పోలీసులు చేరుకున్నారు. పోలీస్ వారు కొంత మందికి పోలీస్ స్టేషన్ కి తరలించగా మరికొందరు తప్పించుకు పారిపోయారు. ఘటనకు సంబంధించి పూర్వ పరాలు పోలీసులు విచారణ చేపట్టారు.



# రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలి

*జనగామ టౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త :*

వానాకాలం సీజన్లో రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని మార్కెట్లను సైదా చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, అదేవిధంగా రైతులు పండించే పత్తి పంట కొనుగోలుకు ప్రభుత్వం తెచ్చిన ప్రైస్ డెబిసిటీ పేమెంట్ స్కీం రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం పట్టణ మహాసభ పట్టణ కార్యదర్శి మంగ భీరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని రాష్ట్రానికి కేంద్రం నుండి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తే 6.60 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేశారు. 4,23 లక్షల టన్నుల యూరియా లోటు ఏర్పడిందని అన్నారు. అదేవిధంగా జిల్లాలో 8000 మెట్రి టన్నుల యూరియా అవసరముంటే కేవలం 6000



మెట్లు టన్నులు మాత్రమే నేటి వరకు అందిందని దీనిలో ఇప్పటికే జూన్ జూలై మాసాలలో రైతులకు అందించడం వలన నిలువ లేకుండా ఉండే అటువంటి పరిస్థితి ఏర్పడుతుందని ఆగస్టు మాసంలో వానాకాలం సీజన్ కొనసాగుతుందని, రైతులు నారుమళ్ళు పోసుకొని నాట్లు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, రైతులకు అవసరమైన యూరియా, డి ఏ పి, పురుగు మందు, కాంప్లెక్స్ ఎరువులను అందుబాటులో ఉంచాలని కోరారు. అదేవిధంగా ఈ వానకాలం సీజన్లో ఎరువులు విత్తనాలు పురుగుల మందులు ఒక్కొక్క ప్యాకెట్ బస్తాపై 100 నుంచి 150 రూపాయల రేట్లు పెంచాలని అదేవిధంగా యూరియాను జిల్లాలో 300 నుంచి 350 రూపాయలకు రైతులకు విక్రయిస్తున్నారని, దొడ్డు రకం యూరియాను రైతులకు అందించాలని కోరారు. యూరియా కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్పీ ధరలకే యూరియా అమ్మకాలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎరువులపై కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలు తగ్గించుకోవాలని ప్రయత్నాలు చేస్తుందని ఆ ఆలోచనను విరమించుకుని సబ్సిడీలను పెంచాలన్నారు. భవిష్యత్తులో రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య, జిల్లా సహాయ కార్యదర్శి రామావత్ మీట్యానాయక్, జిల్లా కమిటీ సభ్యులు ఉర్సులకుమార్, నాయకులు నంద రాములు, కే.వెంకన్న, కర్రె రాములు, కర్రె సత్తయ్య, కర్రె బీరయ్య, మంగ శ్రీశైలం, అంజయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

# స్వర్ణకార సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారం

*జనగామటౌన్, ఆగస్టు 3 ప్రభాతవార్త :*



జనగామ పట్టణ స్వర్ణకార సంఘం ఎన్నికల్లో గెలుపొందిన నూతన కమిటీ ఎన్నికల కన్వీనర్, కోకన్వీనర్ల సమక్షంలో ప్రమాణస్వీకారోత్సవం ఆదివారం నిర్వహించారు. ఎన్నికల కన్వీనర్గా రాష్ట్ర స్వర్ణకార సంఘం గౌరవ సలహాదారుడు నారోజు రామేశ్వరచారి ఆధ్వర్యంలో నూతన కమిటీకి ప్రమాణ స్వీకారోత్సవం స్వర్ణకార సంఘ సభ్యులు సీనియర్ నాయకులు, యువకులు సహచర మిత్రులందరికీ సమక్షంలో స్వర్ణకార సంఘ భవనంలో నిర్వహించారు. విధిగా హాజరైన సభ్యులు, పాతకమిటీని గౌరవించుకుంటూ, నూతన కార్యవర్గం ప్రకటిస్తూ ప్రమాణ స్వీకారోత్సవం ఏర్పాటుచేశారు. అధ్యక్షునిగా వలబోజు చక్రపాణి, ప్రధానకార్యదర్శిగాసరాబోజు ఆంజనేయులు, కోశాధికారిగా, ఎర్రోజు శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా కందుకూరి సంతోష్కుమార్, సహాయ కార్యదర్శి పోత్కనూరి కనుకచారి, కన్వీనర్ కోకన్వీనర్ సభ్యుల సమక్షంలో స్వర్ణకార సంఘ భవనాన్ని ప్రమాణ స్వీకారం చేశారు.

# కాంగ్రెస్ పాలనలో మార్పురాలే బతుకులు మారాలే

*బచ్చన్నపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :*



మాజీ పార్లమెంట్ సభ్యులు మాజీ మంత్రివర్యులు గుండ విజయ రామారావు అన్నాడు. మండలం దబ్బగుంటపల్లి గ్రామం రాష్ట్ర బిజెపి పార్టీ చేపడుతున్న మహా సంపర్క్ అభియాన్లో భాగంగా జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలంలోని దబ్బ గుంటపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు బంగారు మహేష్ అధ్యక్షతన ఇంటింటికి బిజెపి ప్రతీఇంటికి పోలింగ్ బూత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంటు, మాజీ మంత్రివర్యులు గుండె విజయ రామారావు హాజరై వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో మార్పు పేరుతో తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసిందని అన్నారు. అలాగే పోయిన టిఆర్ఎస్ 10 సంవత్సరాల అరాచక పాలనను కాంగ్రెస్ పార్టీ కూడా కొనసాగింపుగా సాగిస్తుందని అన్నారు. నెరవేర్చని హామీలు, అసమర్ధ పాలన, అస్తవ్యస్త ఆర్థిక విధానాలు, అన్నగరి వర్గాలపట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇండ్లు ఇవ్వడం దారుణమని అన్నారు. అలాగే 10సంవత్సరాలలో నరేంద్ర మోడీ దేశాన్ని ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. నరేంద్ర మోడీ తీసుకొస్తున్న ప్రతి పథకాన్ని గడపగడపన వెళ్లి ప్రచారం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శేశిదర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, జిల్లా నాయకులు పరమేశ్వర్ రెడ్డి, ఉమరని నవిన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు గద్దరాజు, జలంధర్, ఉపాధ్యక్షుడు చక్రపాణి, రమేష్, దబ్బగుంటపల్లి, బూత్ అధ్యక్షులు కనకారెడ్డి, నాయకులు పరమేశ్వర్రెడ్డి, రమేష్,నవీన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాతకోటిని అభినందించిన కోడూరు

*బచ్చన్నపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త :*

పాతకోటి మల్లేశంను కోడూరు శివకుమార్ గౌడ్ అభినందించారు. ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి తెలంగాణ ట్రాన్స్కో ఐఎన్టియుసి 327 రాష్ట్రస్థాయి నాయకుల ఎంపికలో బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన పాతకోటి మల్లేశం ఎంపికయ్యారు. ఈసందర్భంగా అతనితో ఫోన్లో మాట్లాడి తెలంగాణ స్టేట్ ట్రాన్స్కో ఐఎన్టిసియు 327 స్టేట్ వైస్ ప్రెసిడెంట్గా ఎంపికైనందుకు పాతకోటి మల్లేశంను కోడూరు శివకుమార్ గౌడ్ అభినందించారు. అంచలంచలుగా ఎదుగుతూ పై అధికారుల ఆధారాభిమానాలు పొందుతూ వైస్ ప్రెసిడెంట్గా ఎంపిక కావడం కొన్నే గ్రామానికి ఆదర్శం అని కొనియాడారు.

# విద్యలో అంతరాలు తొలగించాలి

## - మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 3 ప్రభాతవార్త :*

తెలంగాణ పౌరస్పందన వేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షులు శ్రీ అలుగువెల్లి నర్సి రెడ్డి అధ్యక్షతన "విద్యలో అంతరాలు (అసమానతలు) తొలగిపోయేది ఎట్లా అనే అంశంపై హనుమకొండ లా కాలేజ్ ఆడిటోరియంలో చర్చ గోష్టి జరిగింది. చర్చను ప్రారంభిస్తూ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రాధేశ్యామ్ విద్యా విధానంలో ప్రస్తుతం ఉన్న అంతరాలకు మూలకారణం విద్యవ్యాపార సరుకుగా మారటమని, 80వ దశకం నుండి ఇది ప్రారంభమై ప్రస్తుతం పరాకాష్టకు చేరు తోందని చెప్పారు. వేదిక రాష్ట్ర అధ్యక్షులు నర్సి రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటీకరణ విద్యారంగంలో మొదలవడంతో అంతరాలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ విద్యా సంస్థలు ప్రధానంగా ప్రాథమిక, మాధ్యమిక విద్యాలయాలు దిక్కులేని వారి బడులుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ విద్యలో 140 దొంతరల తో 45000 నుంచి 1,51,600 దాకా కాలేజీ ఫీజు ఉన్నాయని తెలియజేశారు. ప్రభుత్వ విధానాలే ఈ దొంతర్లను సృష్టిస్తున్నాయని చెప్పారు. కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటనారాయణ మాట్లాడుతూ గ్లోబలైజేషన్ వచ్చిన తర్వాత విద్యలో అంతరాలు పెరిగాయని ఈ అంతరాలు పోవాలంటే ప్రగతిశీల భావాలున్న ప్రజా శ్రేణుల్ని ఐక్యం చేసి పాలకవర్గాల విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయటమే మార్గమని చెప్పారు. చర్చల్లో పాల్గొన్న వక్తలు విద్యలో అంతరాలు ఉన్న మాట వాస్తవమని, దానికి ప్రధానంగా పాలకవర్గ విధానాలే కారణమని, ఈ అంతరాలు పోవాలంటే తెలంగాణ పౌరస్పందన వేదికతో పాటు అన్ని సంఘాలు, సంస్థలు, పౌర సమాజం కలిసి ఒక ఐక్యవేదికగా ముందుకు సాగాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆ విధంగా రాబోయే రోజుల్లో తెలంగాణ పోరా స్పందన వేదికతో కలిసి ఉద్యమాలలో పాల్గొంటామని భరోసాని ఇచ్చారు. ఈ సమావేశంలో లక్ష్మారెడ్డి రిటైర్డ్ ప్రొఫెసర్ ఎన్ఐటి, జే.వి.వి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీరామ్మూర్తి, తెలంగాణ ఉద్యమకారుల వేదిక, శ్రీ శ్రీధర్ గౌడ్, తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్, డాక్టర్ అంజన్రావు, డాక్టర్ కే వీరస్వామి, విజయకుమార్, రిటైర్డ్ ప్రిన్సిపాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్, రాజిరెడ్డి గవర్నమెంట్ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్, పెండెంరాజు టీఎస్ యుటిఎఫ్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి, శ్రీధర్ రాజు ప్రైవేటు ఉపాధ్యాయ సంఘం నాయకులు రైతుసంఘం విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు.




# బీసీల చైతన్యమే లక్ష్యం

*నర్మెట, ఆగస్టు2 ప్రభాతవార్త :*



బీసీలను చైతన్యపరిచి రాజ్యాధికారమే లక్ష్యంగా అడుగులు వేయాలని ఆ లక్ష్య సాధన దిశలో గానే మన ఆలోచన సమితి ఏర్పడిందని జిల్లా కన్వీనర్ గునిగంటి రామకృష్ణ అన్నారు. మండలకేంద్రంలో రంగు మురళి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో సమితి జెండా ఆవిష్కరించిన జిల్లా కన్వీనర్ గునిగంటి రామకృష్ణ మాట్లాడారు. కటకం నరసింహారావు ఆధ్వర్యంలో ఏప్రిల్ 15న ఆవిర్భవించిన సమితి సిద్ధాంతాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లి బీసీల హక్కుల సాధనకై సమిష్టిగా పోరాడాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పన్నీర్ సత్యం, రంగు మురళి, ప్రజ్ఞాపురం శ్రీధర్, కంద కట్ల శ్రీనివాస్, బొల్లు ఉప్పలయ్య, పెల్లి శివ, గోపాల చారి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

*నర్మెట, ఆగస్టు3 ప్రభాతవార్త :*



మండలంలోని హనుమంతపురం గ్రామానికి చెందిన ఉడత రాకేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. కాగా, డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి సూచనలతో నర్మెట పార్టీ టౌన్ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్ ఆదివారం పార్టీ నాయకులతో కలిసి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా గంగం ట్రస్ట్ ద్వారా బియ్యము సరుకులను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. పరామర్శించిన వారిలో కాల్వ రవీందర్, వల్లాల లక్ష్మయ్య, కాల్వ అశోక్, తిరుపతి, ముక్కెరరాజేష్ తదితరులు ఉన్నారు.

# మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

నర్సంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త

నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పుట్టినరోజు తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్‌లు అన్నారు. పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నాక సమావేశంలో వారు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా మాజీఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పుట్టినరోజు



మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని అందులో భాగంగానే ఆగస్టు 6న, గ్రీన్ స్టార్ హాస్పిటల్ ఆవరణంలో నిర్వహించే మెగా రక్తదాన శిబిరంలో నియోజకవర్గంలో గల యువకులు పెద్ద ఎత్తున పాల్గొనలని కోరారు. కరోనా లాంటి కష్టకాలంలో రాష్ట్రంలోనే అత్యధికంగా రక్త నిల్వలను ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం మరియు గవర్నర్ చేత అవార్డు అందుకున్న నర్సంపేట నియోజకవర్గం యువకుల స్ఫూర్తిని కొనసాగిస్తూ ఈనెల ఆగస్టు 6న జరిగే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు, రాజకీయ నాయకులు సామాజిక బాధ్యతతో ప్రజాసేవ చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో నల్ల మనోహర్ రెడ్డి, లెక్కల విద్యాసాగర్ రెడ్డి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి క్లస్టర్ బాధ్యులు,మాజీ కౌన్సిలర్లు బిఆర్టియు జిల్లా అధ్యక్షులు, అన్ని వార్డుల అధ్యక్షులు, మరియు కార్యదర్శులు, పట్టణ పార్టీ బాధ్యులు, మరియు యువకులు పాల్గొన్నారు.

## గీతాంజలి చైర్మన్ సుబ్బారావుకు సిటిజన్ ఫోరం సన్మానం

నర్సంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త



పట్టణంలో ని గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావును నర్సంపేట సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు ఉచితంగా విద్య అందిస్తు, ఖానాపురం, నర్సంపేట పట్టణం లో ప్రభుత్వ పాఠశాల లో చదువుకునే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నందుకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం గౌరవ డాక్టరేట్ ను సుబ్బారావు కు అందజేశారు. కాగా నర్సంపేట సిటిజన్ ఫోరం కన్వీనర్ పెండె భాస్కర్, కో కన్వీనర్ మోతె ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్ వేముల పల్లి జయశ్రీ, సిటిజన్ ఫోరం చీఫ్ అడ్వైజర్, ప్రముఖ న్యాయవాది కోడెం శ్రీదర్ పాల్గొన్నారు.

## సభ్యులందరి ఐక్యమత్యంతో సంఘ అభివృద్ధి సాధ్యం

నర్సంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త

సంఘ సభ్యులందరి ఐక్యమత్యం సహకారంతోనే సంఘం అభివృద్ధిలో ముందుంటుందని అఖిల భారత పద్మశాలి సంఘం నర్సంపేట పట్టణ కమిటి అధ్యక్షులు గాజుల సాంబయ్య అన్నారు. ఆదివారం ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. పట్టణ పద్మశాలి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం, నర్సంపేట డివిజన్ కార్యవర్గ విస్తరణపై చర్చించారు. రానున్న రోజుల్లో చేపట్టే కార్యాచరణ విధి విధానాలపై సమావేశంలో చర్చించారు. ప్రణాళిక ప్రకారం ఐక్యమత్యంతో ఒకేతాటిపై సమిష్టిగా కృషి చేస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని గాజుల సాంబయ్య నేత అన్నారు. నర్సంపేట పట్టణంలోని అన్ని వార్డుల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం విస్తృతంగా చేపడతామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్ మాట్లాడుతూ మండల కన్వీనర్ లను కలుపుకుపోయి ప్రతి మండలంలో కమిటీలను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని సమన్వయపరుస్తూ మరిన్ని కార్యక్రమాలు చేపడుతామన్నారు. రానున్న రోజుల్లో నర్సంపేట డివిజన్ లోని చెన్నరావుపేట, నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపూర్, నెక్కొండ మండలాలతో పాటు ప్రతి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంపై స్పెషల్ క్యాంపెన్ నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాసాని సుదర్శన్, బలభద్ర రవీందర్, పెండం భాస్కర్, ఆడెపు చంద్రశేఖర్, ఆడెపు రాజయ్య, సమ్మయ్య, బంక పరమేష్, ఆడెపు రమేష్, మార్త రాజేందర్, గుల్లపెల్లి సుధాకం,వెల్దండి మార్కండేయ, వడిచర్ల సురేష్, బూర చెందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త



స్నేహానికి ప్రతిరూపమైన స్నేహితుల దినోత్సవ వేడుకలను ఆదివారం ఎంతో సంబరంగా నిర్వహించుకున్నారు. ఈ రోజును పురస్కరించుకొని స్నేహితులు కలిసినప్పుడు అలాయ్ బలాయ్ తీసుకొని శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని ముత్తోజిపేట గ్రామానికి చెందిన పలువురు చిన్నారులు ఉదయాన్నే ఒకరికొకరు కలుసుకొని ఈ రోజు సంతోషంగా గడుపాలనే ఉద్దేశంతో గ్రామానికి చెందిన కాంపెల్లి రజినీష్‌రెడ్డి, కీసరి కార్తిక్, దామరకొండ కౌశిక్‌లు మరికొంత మందితో కలిసి గ్రామ శివారులో చెట్ల క్రింద తామే స్వయంగా వంట చేసుకొని ఒకరికొకరు వడ్డించుకొని భోజనం చేసి వినూత్నంగా వేడుకలు నిర్వహించుకున్నారు. అదేవిధంగా డివిజన్‌లోని పలు గ్రామాలలో స్నేహితులు, పురప్రముఖులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని వేడుకలు నిర్వహించుకున్నారు.

## వర్ధంతి వేడుకకు హాజరైన పిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి

నెక్కొండ, ఆగస్టు 3, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన ఇండ్ల రవి తల్లి ఇండ్ల కొమురమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్, కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల శ్రీపాల్ రెడ్డి, చల్ల పాపిరెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి, రావుల మధుకర్ రెడ్డి, మెరుగు విజయ్, బండి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## గౌడ జర్నలిస్టులకు సన్మానం

నర్సంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త




పట్టణంలోని ఎస్సార్ కాలేజీ ఆవరణంలో గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ (గోపా )ఆధ్వర్యంలో ఇటీవల ఎలక్ట్రానిక్ మీడియాలో ఏకగ్రీవంగా ఎన్నికైన గౌరవ అధ్యక్షులు పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షులు గొడిశాల సదానందం గౌడ్, ముఖ్య సలహాదారులు వడ్లకొండ రాజ గౌడ్, సహాయ కార్యదర్శి గోపగాని శోభన్ గౌడ్ లకు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గోప అసోసియేట్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్, గౌడ వెల్ఫేర్ అధ్యక్షులు గండు లింగయ్య గౌడ్, ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్ గవర్నర్ డా. పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు విజయ్ కుమార్ గౌడ్,తెలంగాణ కల్లుగీత వృత్తిదారుల సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి చంద్రమోళి గౌడ్, కొయ్యడు సనత్, గొడిశాల గిరి గౌడ్ పాల్గొన్నారు.

## యాట రవికుమార్‌కు ఉత్తమ సేవారత్న పురస్కారం

నర్సంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త




అశోక్ నగర్ గ్రామానికి చెందినర యాట రవికుమార్ ముదిరాజ్ క్రీడారంగంలో ఉత్తమ సేవారత్న పురస్కారాన్ని అందుకున్నారు. యాట రవికుమార్ ముదిరాజ్ పది సంవత్సరాలుగా కబడ్డీ కోచ్‌గా క్రీడారంగంలో ఉచిత సేవలు అందిస్తూ, ఎంతోమంది క్రీడాకారులను అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతూ వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి యాట రవికుమార్ ముదిరాజ్ ను అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా వెలాసిటీ జూనియర్ కాలేజీలో బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వారు ఉత్తమ సేవారత్న పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా యాట రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ క్రీడారంగంలో నేను చేసిన సేవలను గుర్తించి నాకు ఉత్తమ సేవారత్న పురస్కారాన్ని అందించిన బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజుకి, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ రిజిస్ట్రర్ రామచంద్రంకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని, క్రీడారంగంలో సేవ చేయడానికి అవకాశాలు కల్పించిన వరంగల్ జిల్లా యువజన మరియు క్రీడల అధికారిని గిజులి సత్యవాణికి, ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్సార్ యూనివర్సిటీ, వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్‌కి, గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డా.వేములపల్లి సుబ్బారావుకి ఉత్తమ సేవారత్న పురస్కారం అందుకున్న సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

# మెడికల్ బోర్డు నిర్వాహకం వల్ల ఆందోళనలో కార్మికులు

## ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

*భూపాలపల్లి, ఆగస్టు 03, ప్రభాతవార్త*

సింగరేణి మెడికల్ బోర్డు విధానాల వల్ల కార్మికులు ఆందోళనలో ఉన్నారని, హయ్యర్ సెంటర్ పేరుతో నిమ్స్ కు పంపిన 47 మంది కార్మికులను వెంటనే మెడికల్ బోర్డులో అన్ఫిట్ చేసి వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏఐటియుసి కొమురయ్య భవన్లో బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. 2018 నుండి ప్రతి నెల మెడికల్ బోర్డు ద్వారా 85 శాతం అన్ఫిట్ అయ్యేవారని, ఈ మధ్యకాలంలో ఆగస్టు 2024 నుండి మెడికల్ బోర్డు కొరకు 52 మందిని హయ్యర్ సెంటర్ పేరుతో అధునాతనమైన వైద్యశాల నిమ్స్ కు రిఫర్ చేసి పంపించారని, అందులో నలుగురిని




మాత్రమే అన్ఫిట్ చేశారని, మరో 30 మందిని ఫిట్ ఫర్ సేమ్ జాబ్, ఏడుగురికి సర్ఫేస్ జాబు ఇచ్చి అందులో 47 మందికి అన్యాయం చేశారని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా భూపాలపల్లి 8, మందమర్రి 4, ఇల్లందు 1, కార్పొరేట్ ఆఫీస్ 4, ఆర్జిటు 4, ఆర్ జి వన్ 10, అర్జీత్రీ2, ఎస్ఆర్పి 10, ఆడ్రియాల 1, బెల్లంపల్లి 1, కొత్తగూడెం 5, మణుగూరు3 ఇట్లా 52 మందిని మెడికల్ బోర్డుకు పంపితే నలుగురిని మాత్రమే అన్ఫిట్ చేశారని అన్నారు. సింగరేణిలో ఏదో కొత్తగా అవినీతి జరిగినట్లుగా మెడికల్ బోర్డు వ్యవహరించడం ఏఐటీయూసీ గుర్తింపు సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఏసీబీ సోదాలని విజిలెన్స్ సోదాలని కార్మిక వర్గంలో ఇతరుల మీద సోదాల నిర్వహించి భయాందోళనకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై ఏఐటీయూసీ డైరెక్టర్ పా తో చర్చించడం జరిగిందన్నారు. వెంటనే 47 మందిని బే షరతుగా అన్ఫిట్ చేసి వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రతి నెల గతంలో మాదిరిగానే మెడికల్ బోర్డు నిర్వహించాలని, ఒకపక్క నిరుద్యోగం పెరిగిపోతుంటే అన్ఫిట్ చేయకుండా ఇన్ వ్యాలిడిటీ పేరుతో కాలయాపన చేస్తూ వారి కుటుంబంలో అటు సర్వీసు ఇటు ఉద్యోగం పిల్లలకు రాక అయోమయ పరిస్థితిలో కార్మిక వర్గం ఉందని వెంటనే 47 మందిని అన్ఫిట్ చేసి ఉద్యోగాలు కల్పించాలని లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా రాజ్ కుమార్ హెచ్చరించారు. బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గురుజపెల్లి సుధాకర్ రెడ్డి, జి శ్రీనివాస్, ఎం విజేందర్, తాళ్ల పోశం ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# పరస్పర దూషణలు, ఆరోపణలతో వేడెక్కుతున్న మండల రాజకీయం

*చిట్యాల, ఆగస్టు 3 ప్రభాతవార్త :*

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలైన నేతలు ఒకరికొకరు దూషించుకోవడం, ఆరోపణలు గుప్పించుకోవడంతో మండల రాజకీయం వేడెక్కుతుంది. గత పది రోజుల క్రితం బి ఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు , మాజీ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మండలంలో పర్యటించిన విషయం తెలిసిందే, అయితే ఈ పర్యటన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి తన ఆధిపత్యాన్ని పర్యటన సందర్భంగా చాటుకున్నారు. మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జిల్లా నాయకత్వం నుండి తప్పించే విధంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జిల్లా స్థాయిలో జరిగిన సమావేశంలో మాజీ మంత్రి చే స్పష్టంగా సంకేతాలు ఇప్పించగలిగారు . తదనంతరం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి కేటీఆర్ వ్యాఖ్య లను దిక్కరించి, నియోజకవర్గంలో తనకంటూ ఒక ముద్ర ఉందని, తన నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని స్పష్టం చేస్తూ జిల్లా కేంద్రానికి రీ ఎంట్రీ ఇచ్చి పరామర్శల బాట పట్టారు. ఇది ఇలా ఉండగా. జిల్లా పర్యటన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఇలాకాలో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు అస్వస్థతకు గురి అయిన సందర్భాన్ని గుర్తు చేస్తూ బి ఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వసతి గృహాలను సందర్శించి, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. కేటీఆర్ ఇచ్చిన సందేశాన్ని అందుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వసతి గృహాల బాట పట్టారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని , సమస్యలను వివరిస్తూ వచ్చారు. అంతకుముందు జిల్లా, మండల కేంద్రాలలో ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి, వైద్య సేవల పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, ప్రజల మధ్యకు వెళ్లారు. ఈ విషయాలను జీర్ణించుకోలేని ఎమ్మెల్యే అనుచరులు, పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణలపై తిరుగుబాటు జెండా ఎగరవేశారు. ఒకరిపై ఒకరు పరస్పర ఆరోపణలు , విమర్శలు చేసుకోవడం మండలంలో ప్రాధాన్యతను సంతరించుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీల వారీగా సత్తా చాటుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు రాజకీయ పరిశీల కులు విశ్లేషి స్తున్నారు. జిల్లా కేంద్రంలో జరిగే నాటకీయ పరిణామాల నేపథ్యంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల మధ్య పరస్పర ఆరోపణలు, దూషణలు, తారాస్థాయికి చేరుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో పార్టీలలో ఉన్న విభేదాలను తొలగించేందుకు అధి నాయకత్వం నడుం బిగించాల్సిన అవసరం ఎంతో ఉందని, అది వికటిస్తే జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని నాయకులు, కార్యకర్తలు చెప్పకనే చెబుతున్నారు. కొన్ని మండలాలలో అటు కాంగ్రెస్, ఇటు బిజెపి నాయకులు కలిసి ఉండడం విమర్శలకు భావిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీలు, ఎవరికి మద్దతు పలుకుతాయోనని అయోమయంలో ఓటర్లు ఉన్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల మధ్య పరస్పర దూషణలు, ఆరోపణలు తారాస్థాయికి చేరుకోవడం కొసమెరుపు.

# కోటగుళ్లలో జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ దంపతుల పూజలు

*గణపురం ఆగస్టు 3 ప్రభాతవార్త*

మండల కేంద్ర కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శ్రావణమాసం ఆదివారం పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు





జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారుపూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా గోశాలలో పనిచేస్తున్న గణేష్ కు మూడు నెలల వేతనం రూ.15 వేలు నవీన్ కుమార్, సుమతి దంపతులు వేలు అందజేశారు.

## జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ప్రభుత్వ ప్లిడర్ బొట్ల సుధాకర్‌ను సన్మానించిన జర్నలిస్టులు

*రేగొండ ఆగస్టు 3 ప్రభాతవార్త :*



ఇటీవల భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రభుత్వ ప్లిడర్ గా నియమితులైన మండల కేంద్రానికి చెందిన బొట్ల సుధాకర్ ను రేగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పట్టెం కోటిలింగం ఆధ్వర్యంలో జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ప్రభుత్వ ప్లిడర్ బొట్ల సుధాకర్ కు జర్నలిస్టులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పట్టెం కోటిలింగం మాట్లాడుతూ చిన్ననాటి నుండి ఎంతో క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి బొట్ల సుధాకర్ జిల్లాస్థాయి పదవి చేపట్టారని అన్నారు. పేదరికంలో పుట్టినప్పటికీ చదువులో వెనుకడుగు వేయకుండా డాక్టరేట్ పట్టా తీసుకొని యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడని అన్నారు. యువత ప్రభుత్వ ప్లిడర్ బొట్ల సుధాకర్ ను ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బండి సోమయ్య గౌడ్, అంబాల రవీందర్, బండి సమ్మన్న గౌడ్, రొంటాల శంకర్, నామాల రమేష్, బత్తుల వెంకన్న, సుంకరి శ్రీధర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతాలు ఆంథోనీ దేవాలయంలో సంబరాలు

*భూపాలపల్లి, ఆగస్టు 03, ప్రభాతవార్త*



భూపాలపల్లి లో అద్భుతాలు అంతోని వారి దేవాలయం ఆర్సి ఎం సంఘానికి సంబంధించిన పండుగ చేసుకోవడం జరిగింది.. ఈ యొక్క పండుగ ముఖ్య ఉద్దేశ్యము ఆ దేవుడు చేసిన మేలులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ గడిచిన సంవత్సరం అంతా కూడా దేవుడు భూపాలపల్లిలో ఉన్న సంఘని ఆశీర్వదించి దీవించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అద్భుతాలు అంతోని వారి యొక్క పండుగను దేవాలయపు పండుగను కొనియాడటం జరిగింది.. ఈ పండుగకు ముఖ్యఅతిథిగా పూజ గురువులు ప్రభాకర్ రెడ్డి గారు వచ్చి దివ్య బలి పూజను సమర్పించి, అందరి కోసం ప్రార్థించారు.. ఈ పండుగకి పరకాల నుంచి వేల్లంపల్లి నుంచి అనేకమంది విశ్వాసులు దివ్యబలి పూజలో దేవునికి కృతజ్ఞతలు వందనాలు తెలియజేసుకున్నారు.. ఈ భూపాలపల్లి సంఘ కాపరి ఫాదర్ బాలరాజు ఆధ్వర్యంలో సంఘస్తులు ముఖ్యంగా జోసెఫ్ సార్, కరుణాకర్, అమృతయ, తోమస్సు గారు, మిగతా సంఘ సభ్యులు అందరూ అందరు కలిసి ఈ పండుగను చేసుకోవడం జరిగింది..

# సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

*చిట్యాల, ఆగస్టు 3 ప్రభాతవార్త :*

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ సహాయ నిధి నిరుపేదలకు వరమని ఎమ్మెల్యే కొనియాడారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, జిల్లా, మండల నాయకులు చిలుకల రాజ కొమురయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, గంగాధరి రవీందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా సబ్‌జైల్లో స్నేహితుల దినోత్సవం

*మహబూబాబాద్ అగ్రికల్చర్,ఆగస్టు3,ప్రభాతవార్త:*



స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ సబ్‌జైల్లో జైలు సిబ్బంది ఒకరికొకరు స్నేహబంధ కంకణాలు కట్టుకొని స్నేహితుల దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జైలర్ మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యుత్తమ మైన బందం స్నేహబంధం అన్నారు. కుల,మత, ప్రాంత,భాష బేధాలకు తావుఇవ్వని బంధమే స్నేహబందం అన్నారు. యుగాల నాడే సాక్షాత్తు శ్రీకృష్ణుడు, కుచేలుడు స్నేహబందం విలువ తెలిపిన విషయం మరువరాదన్నారు. ఈ కార్యక్రమంలో సిటిజన్ ఫోరం సభ్యులు శంతన్ రామరాజు, జైలు సిబ్బంది సదానిరంజన్, బోడ వెంకన్న, ఖలీల్, మురళి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనేతర రైతుల సమస్యలపై భూ భారతి సునీల్ కు వినతి పత్రం అందజేత

*బయ్యారం,ప్రభాత వార్త,ఆగస్టు 3*




మండలంలోని గిరిజనేతర రైతులు గిరిజన రైతులు అనేక సంవత్సరాల నుండి భూమిని నమ్ముకొని సాగు చేస్తూ జీవనం గడుపుతున్నారు.వారికున్న వనరులు ప్రధాన సమస్య సాగు భూమి, శనివారం భూభారతి ప్రదాత, రైతు సంక్షేమ సంఘం కమిషన్ నాయకులు ఎం.సునీల్ కు రైతు వేదికలో రైతు సాగు యాత్ర లో బాగంగా రైతు సాగు,భూ సమస్యలపై సలహాలు సూచనల అందించారు.ఈ సందర్భంగా మండల రైతులు నాయిని ఇంద్రారెడ్డి,తుమ్మల శ్రీనివాస్,ఈ ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న పలు కీలక అంశాలను భూభారతి సునీల్ కు మెమోరాండం ఇచ్చి సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలో గిరిజనేతరులకు పట్టాలు ఉన్న, సాదా బైనమా ద్వారా పట్టాలు ఇవ్వాలని వారు కోరారు. భూ భారతిలో పట్టాలు ఉన్న రైతులకు పార్టేషన్,సాధాబైనమా ద్వారా గిరిజనేతరులకు నష్టం వాటిల్లే విధంగా ఉన్నట్లు,ఎరువులు తెచ్చుకోవాలన్న పంటలను అమ్ముకోవాలన్న భూమి హక్కు పత్రాలు ఉంటేనే ఈ ప్రాంత సాగు గిరిజన రైతులకు మాత్రమే లాభం చేకూరుతుందని వారి దృష్టికి తీసుకువచ్చారు.అనేక రోజులుగా ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు ఈ ప్రాంత రైతులు గుర్తించినట్లు వారి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా సునిల్ రైతులతో మాట్లాడుతూ దీనిపై భూభారతిలో అనేక కీలక అంశాలను పొందుపరచాల్సి, ఉందని,గిరిజన,గిరిజనేతర,ఇతరులు రైతులు నష్టపోకుండా సాగు రైతులు నష్టపోకుండా ఈ ప్రాంత ప్రజలకు అసౌకర్యం కలగకుండా భూభారతి సర్దుబాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తిరుమల వెంకటరెడ్డి,బందెల కళింగ రెడ్డి,హచ్చు మండల ఆదర్శ రైతులు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గోడకూలి వ్యక్తి మృతి

**కేసు నమోదు చేసిన ఎస్.ఐ తిరుపతి.**

*బయ్యారం, ప్రభాత వార్త, ఆగస్టు 3.*



బయ్యారం మండలంలో వెంకట్రాంపురం గ్రామ పంచాయతీ పరిధిలో ప్రమాదవశాత్తు గోడ కూలి మునగాల జంపన్న(49) ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో శిథిలావస్థలో ఉన్న గోడను డ్రిల్లింగ్ మిషన్ తో తొలగించే సందర్భంలో గోడ జంపన్న పై పడడంతో మృత్యువాత పడినట్లు బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావును కలిసిన బయ్యారం మండల నాయకులు

*బయ్యారం, ప్రభాత వార్త, ఆగస్టు 3.*



మండల అభివృద్ధి, పార్టీ విస్తరణ,ఇతర పరిస్థితులపై వివరించేందుకు బయ్యారం మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ కోశాధికారి క్రాంతి కుమార్ ఆదివారం తెలంగాణ రాష్ట్ర బిజెపి చీఫ్ రామచంద్రరావును హైదరాబాదులో వారి నివాసంలో కలిసినట్లు ఆదివారం తెలిపారు. .ఈ సందర్భంగా బయ్యారం మండలంలో పార్టీ విస్తరణ గురించి వివరించినట్లు తెలిపారు. పార్టీలో పలు అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.వాటిలో బయ్యారం చెరువు,కాలువ మారమ్మతులు, బయ్యారం పెద్ద చెరువు కు సీతారామ ప్రాజెక్టు నీరు తరలించడం, నీటి సమస్యలు, ఏజెన్సీలోని గిరిజనేతర రైతుల సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. దీనిపై సానుకూలంగా స్పందించి తమకు చేతనైన సహాయం అందించి మండల అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## హ్యాపీ ఫ్రెండ్‌షిప్ డే

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 03 :*

మండలంలో ఆదివారం అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మణుగూరు పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పినపాక మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు నాయకులు, కార్యకర్తలు ఫ్రెండ్ షిప్ బ్యాండ్‌కట్టి స్నేహితుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు అధ్యక్షలు షేక్ మీరా హుస్సేన్ ఆధ్వర్యంలో ఫ్రెండ్ షిప్‌డే వేడుకలు నిర్వహించి పువ్వులు అందజేసి స్నేహితుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నాయకులు అందరూ ఒక్క దగ్గర కలుకుని స్నేహితుల దినోత్సవం వేడుకలు జరుపుకుని కెక్‌కట్ చేసి ఫ్రెండ్ షిప్ డే శుభాకాంక్షలు తెలిపారు.

## బీటీపీఎస్‌లో సీటీ ఫెయిల్

**-యూనిట్-Iలో విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 03:*

మణుగూరులోని భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం( బీటీపీఎస్) లో ఆదివారం స్వీచ్ యార్డ్‌లోని కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్(సీటీ) ఫెయిల్ అయ్యింది. దీంతో యూనిట్-1 ట్రిప్ కావడంతో విద్యుత్ ఉత్పత్తికి పూర్తిగా అంతరాయం ఏర్పడింది. ఈ సీటీ ఫెయిల్ అయిన వెంటనే చీఫ్ ఇంజనీర్ బి. బిచ్చన్న ఆధ్వర్యంలో ఇంజనీర్లు మరో సీటీని ఏర్పాటు చేసి యూనిట్-1లో విద్యుత్ ఉత్పత్తి కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.

## బీసీల అభ్యున్నతి పాటుపడతా

**-జిల్లా గ్రాంధాలయ చైర్మన్ పసుపూలేటి వీరబాబు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 03:*

అన్ని రంగాల్లో బీసీలు ఎదగాలని, బీస కులాల అభ్యున్నతి కోసం పాటుపడతానని జిల్లా గ్రాంధాలయ చైర్మన్ పసుపూలేటి వీరబాబు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు బీసీ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో బీసీలను అన్ని రకాలుగా నిర్లక్ష్యం చేసి అణుగదొక్కే ప్రయత్నం చేసిందని అన్నారు. బీసీల ఆరాధ్యదైవం సీఎం రేవంత్‌రెడ్డి అని సామాన్య కార్యకర్త అయిన తనపై నమ్మకంతో జిల్లా గ్రంధాలయ చైర్మన్ పదవిని ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌కు, రాజ సభ సభ్యురాలు రేణుకా చౌదరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తొలుత మణుగూరుకు విచ్చేసిన వీరబాబాబుకు బీసీ సంఘం రాష్ట్ర, జిల్లా నేతలు గురిజాల గోపీ, సోమేశ్వరగౌడ్‌ల ఆధ్వర్యంలో బీసీ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జీవీ, మణుగూరు మండల బీసీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుల జ్ఞాపకార్థం రోగులకు పండ్లు, రోట్టెలు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 03 :*

అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా మణుగూరులో చనిపోయిన తమ స్నేహితుల జ్ఞాపకార్డం శ్రీవాని కేతన్ స్కూల్ 1997-98 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ప్రభుత్వ ఏరియా అస్పత్రిలో రోగులకు పండ్లు, రోట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమూల్ శ్రీను, చందా మధు, ఇస్తారాకుల సంపత్, దూపకుంట్ల శ్రీను, సంతోష్, కుమారస్వామి,శ్యామ్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కాంగ్రెస్ పాలనలో పేదల వైద్యానికి పెద్దపీట

*బయ్యారం,ఆగస్టు3,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పెద్దపీట వేసిందని కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు వీరబోయిన సంపత్‌యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రేషన్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ పథకాన్ని సైతం త్వరలో ప్రవేశపెడుతామని తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. కార్పోరేట్ వైద్య సదుపాయం పేదలకు అందించాలనే లక్ష్యంతో ఐదు లక్షల వరకు పరిమితితో ఉన్న ఆరోగ్యశ్రీ పథకాన్ని పది లక్షల వరకు పెంచిందని కొనియాడారు. నూతన రేషన్‌కార్డులు పొందిన వారికి కూడా ఆరోగ్యశ్రీ సేవలు త్వరలో అందుతాయని పేదల వైద్యానికి పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## మహార్షి స్కూల్లో కవి సమ్మేళనం

**-ప్రశంసా పత్రం అందుకున్న అనురాధ**

*మహబూబాబాద్ టౌన్,ఆగస్టు3,ప్రభాతవార్త:*



ప్రపంచ మూడవ తెలుగు మహాసభలను పురస్కరించుకొని ఆదివారం మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని స్థానిక మహార్షి స్కూల్లో మానుకోట రచయితల సంఘం జిల్లా కన్వీనర్ గుర్రపు సత్యనారాయణ ఆధ్వర్యంలో కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంద్ర సాంస్కృతిక పరిషత్ చైర్మన్ గజల్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ కవి సమ్మేళనంలో మహబూబాబాద్‌కు చెందిన కవయిత్రి ఆరెంపుల అనురాధ 'ఆడపిల్లకు ఆస్తిహక్కు' అనే కవితా సంపుటిని చదివి వినిపించారు. ఈ సందర్భంగా గజల్ శ్రీనివాస్ ఆమెకు ప్రశంసా పత్రాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కవి సమ్మేళనంలో చక్రావధానులు రెడ్డప్ప దేవేజి, వెంకట రాణాప్రతాప్, 200మందికి పైగా కవులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం

*మహబూబాబాద్ టౌన్,జూలై3.1*

స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీక్లబ్ అధ్యక్షులు వేమిశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహితుల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఒకరికొకరు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జంగాల విజయ్‌కుమార్, శంతన్ రామరాజు, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు మాలే నాగేశ్వరరావు, వద్దుల సురేందర్‌రెడ్డి, తోర్నాల నగేష్ కుమార్, బొల్లం శ్రీనివాస్, నాగేంద్రరావు, మహిపాల్‌రెడ్డి, బోయినపల్లి సతీష్, లక్ష్మినర్సింహారావు, ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ నమ్మాళ్వారుల విగ్రహాలప్రతిష్ట

**హుజూర్‌నగర్ రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో ని శ్రీ శాల్మలికంద ఆదివరాహా లక్ష్మీనృసింహ వేణు గోపాలస్వామి దేవస్థానం లో ఆదివారం శ్రీ నమ్మాళ్వారుల మనవాళమామునుల ఉత్సవ మూర్తుల ప్రతిష్టకార్యక్రమం అత్యంత వైభవం గా నిర్వహించారు. ముడుంబై పవన్ కుమారా చార్యులు ఆస్థాన యజ్ఞాచార్యులు, స్థానాచార్యు లు, అర్చక స్వాముల ఆధ్వర్యంలో జరిపారు. ఈ నమ్మాళ్వారులవిగ్రహాలను హైదరాబాద్ కు చెందిన కందాళ గిరిధరాచార్యులు, కోమలి దంపతులు, వేదాంతం కృష్ణమాచార్యులు, సుజాత దంపతులు అందజేసారు. ఈ కార్యక్రమం ఘనం



గా నిర్వహించేందుకు రూ10,116 ములుగు భాస్కర ప్రసాద్, వీణ దంపతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు తిపిరిశెట్టి హరీష్‌కుమార్, గంధం అంజయ్య, కోలకృష్ణ ప్రసాద్, వేముల నరసింహారావు, పెనుబెల్లి హనుమంతరావు,



మేరిగ కవిత, ఈవో ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, శ్రీనివాస చార్యులు, ముడుంబై శ్రీరంగాచార్యులు, ముడుంబై మధుసూదనాచార్యులు, ముడుంబై లక్ష్మీనాథచా ర్యులు, యరగాని గోపాలం, యరగాని పూర్ణ, కాసాని గోపాలం, మాడుగుల లింగయ్య, కొత్త కళావతి , భక్తులు , ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఉల్లాసంగా స్నేహితుల దినోత్సవం

**నేరేడుచర్ల, ఆగస్టు 3, ప్రభాతవార్త:**



స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం నేరేడుచర్లలో ఉల్లాసంగా ఉత్సాహంగా అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాకింగ్ గ్రూపు, ఇంపాక్ట్ క్లబ్ ల ఆధ్వర్యంలో వేరువేరుగా కేక్ కట్ చేసి ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టుకొని ఒకరినొకరు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు



తెలుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో వాకింగ్ గ్రూప్ సభ్యులు రాగిరెడ్డి గోపాల్ రెడ్డి, రాచకొండ శ్రీనివాసరావు, సుంకర క్రాంతి కుమార్, నిమ్మగడ్డ సుబ్బారావు, గొల్ల సుధాకర్, రెడ్డిమల్ల వెంకట రమణారెడ్డి, ఉప్పల కృపాకర్, పొనుగోటి జంగారావు, కుంకు మోహన్‌రావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, మాశెట్టి సైదయ్య, ముచ్చర్ల గోపాలకృష్ణ, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, రీసెల్ రీజినల్ డైరెక్టర్ ఇంపాక్ట్ ట్రైనర్ వీరవెల్లి శ్రీలత, యాదా సంతోషి పోలిశెట్టి ధనలక్ష్మి, గెల్లి మహాలక్ష్మి, రాచకొండ స్వాతి, గెల్లి అనుష, గరిణె అనురాధ, గెల్లి పుష్పలత, చీదెళ్ల లక్ష్మి గోపిక, దేవరశెట్టి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు ముద్దు..డబ్బా పాలు వద్దు

**మేళ్లచెరువు, ఆగస్టు 3, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన మేళ్లచెరువులో అంగన్‌వాడీ కేంద్రాలలో జరిగిన తల్లిపాల వారోత్సవాలు, అవేర్‌నెస్ కార్యక్రమాలలో ఉల్లి ప్రియాంక మాట్లాడుతూ కాన్పు అయిన అరగంట నుంచి బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, 6 నెలల వరకు పూర్తిస్థాయిలో తల్లిపాలు తాపాలని, మంచినీరు కూడా తాగించకూడదని, కనీసం రోజుకు 8సార్లు తగ్గకుండా తల్లి బిడ్డకు పాలివ్వాలని, తల్లిపాలు చాలా ముద్దు అని, తల్లి పాల వల్ల చిన్నారులకు వ్యాధినిరోధకశక్తి పూర్తిస్థాయిలో లభిస్తుందని, ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని అన్నారు. డబ్బాపాలు, పోతపాలు వల్ల బిడ్డకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని, పోతపాలు పోయకూడదని, డబ్బాపాలు వద్దు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఫరీద్, బొగ్గవరపు శ్రీదేవి, కర్నాటి లక్ష్మి , శ్రీవిద్య, శ్రీలత, రత్నకుమారి, జనిగె వెంకటనర్సమ్మ, విక్టోరియా, ఉమతోపాటు పలువురు టీచర్లు, ఆయాలు, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## బీసీ ల క్రిమిలేయర్ విధానం ఎత్తి వేయాలి

**హుజూర్‌నగర్ టౌన్, ఆగస్టు 3, ప్రభాతవార్త:**



బీసీలకు విద్య, ఉద్యోగాల కల్పనల రిజర్వేషన్ల పై విధించిన క్రిమిలేయర్ విధానంను ఎత్తివేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ హక్కు ల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన హుజూర్‌నగర్ పట్టణం లోని బిసి భవన్ లో ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయ సమావేశం లో ఆయన మాట్లాడుతూ బీసీలకు పారిశ్రామిక పాలసీలో 50 కోటా ఇవ్వాలని, అలాగే హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జిల నియామకం లో ఎస్సీ, ఎస్టీ బీసీ రిజర్వేషన్ ప్రవేశపెట్టాలని కోరారు. అంతేకాకుండా ప్రవేటు రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేంతవరకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక చొరవ తో కేంద్రాన్ని ఒప్పిం చేందుకు కృషి చేయాలని అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు అమలు కోసం షెడ్యూల్ 9 లో చట్టసవరణ చేసి 50 రిజర్వేషన్ సీలింగ్ ఎత్తివేయాలని కోరారు. తెలంగాణ లోని బిజెపి ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ ఆమోదింపజేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతో పాటు అవసరమైతే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు. వెనుకబడి న వర్గాల ప్రతినిధి గా చెప్పుకుంటున్న ప్రధానిమోడీ బీసీ రిజర్వేషన్లకు ఆమోదిస్తారా లేదా అని తేలాల్సి ఉందన్నారు. ముస్లింల పేరు చెబుతూ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు బిజెపి ప్రయత్నిస్తున్నదని కేంద్రంలో అధికారంలో ఉండి రిజర్వేషన్ ప్రక్రియను తమ అధికారాన్ని ఉపయోగిం చి బీసీలకు న్యాయం చేయాల్సింది పోయి బిజెపి వారే హైదరాబాద్లో ధర్నా చేయడం హాస్యాస్పదం గా ఉందన్నారు. ఈ సమావేశం లో ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, రైతు సంఘం రాష్ట్రసమితి సభ్యులు జక్కుల రమేష్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, జక్కుల రమణ ఉన్నారు.

## వైభవంగా నూతన కోనేరు ప్రారంభం

**లక్ష తులసీ అర్చనలు**

**మేళ్లచెరువు ,ఆగస్టు 3, ప్రభాతవార్త:**



మండలంలోని రామాపురం గ్రామపంచాయితీ పరిధిలోగల రెయిన్ ఇండస్ట్రీయస్ ప్రియా సిమెంట్ ప్రియానగర్ కాలనీలో ఆదివారం శ్రావణ మాసోత్సవా ల కార్యక్రమాలలో భాగంగా శ్రీకోదండరామాలయంలో లక్ష తులసీదళాలతో లక్షపత్రి పూజలు అత్యంత వైభవంగా నిర్వహించి నూతన కోనేరును ప్రారం భించారు. కోనేరు ప్రాంగణంలో శ్రావణ అభిషేకములు, జలాభిషేకములు, గోమాతకు ప్రత్యేక పూజలు, విశేష ఆరాధనలు, మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పరిశ్రమ సీనియర్ జనరల్ మేనేజర్ ఆవుల సీతారాంరెడ్డి ఉష, డిజిఎం చెరుకువాడ వెంకటేశ్వ రరావు పద్మ దంపతులు, వేద పండితులు, అన్ని విభాగాల అధికారులు, పెద్ద సంఖ్యలో కార్మికులు, కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## విద్యార్థులు పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలి

**నెక్కొండ, ఆగస్టు 3, ప్రభాతవార్త**



నేటి పోటి ప్రపంచానికి అనుకూలంగా విద్యార్థులు చిన్నతనం నుంచే పోటితత్వాన్ని అలవర్చుకోవడం ద్వారా భవిష్యత్‌లో ఉత్తమ గమ్యాలను చేరవచ్చని ప్రజ్ఞ కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ మాంకాల యాదగిరి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రజ్ఞ కోచింగ్ సెంటర్‌లో నవోదయ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఇట్టి టాలెంట్ టెస్ట్ ను ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విద్యలో పోటీ త్వత్వను పెంపొందించుకొని ముందంజలో నడవాలని, అత్యున్నత స్థాయికి ఎదిగి సమాజాన్ని చైతన్య పరచాలని, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో పరిపూర్ణత సాధించాలని, ప్రపంచ మేధావి అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకొని, అంబేద్కర్ కలగన్న సమాజాన్ని నిర్మించాలని, విద్యను మించిన ఆయుధం లేదని, తల్లిదండ్రులు తమ పిల్లలను క్షుణ్ణంగా పరిశీలించాలని, మత్తు పదార్థాలు, డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్త పడాలన్నారు. టాలెంట్ టెస్ట్‌కు 58 మంది విద్యార్థులు హాజరవగా మొదటి 10 ర్యాంకుల వరకు షీల్డ్స్, మెమోంటోస్ బహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినేషన్ ఇంచార్జ్ కంటే సంధ్యారాణి, అడ్మిషన్ ఇంచార్జ్ మనుబోతుల మల్లయ్య, మండల మహిళా సమైఖ్య ప్రధాన కార్యదర్శి జన్ను నాగరాణి, కళ్యాణి, ఊడుగుల యాకాంబ్రం, విద్య, పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజకీయరణభేరి సభకు తరలివెళ్లిన నేరడుచర్ల ఆర్యవైశ్య నేతలు

**నేరేడుచర్ల, ఆగస్టు 3, ప్రభాతవార్త:**

వైశ్యుల ఆత్మగౌరవం హక్కుల సాధన కోసం హైదరాబాదు లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఆదివారం నిర్వహించిన వైశ్య రాజకీయ రణభేరి సభకు నేరేడుచర్ల ఆర్యవైశ్య సంఘం నేతలు తరలి వెళ్లారు. రణభేరి సభకు తరలి వెళ్లిన వారిలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాచకొండ శ్రీనివాసరావు, జిల్లా నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి, జూలూరి అశోక్, యాదా ఎల్లయ్య, గజవెల్లి వెంకటేశ్వర్లు, గుంటూరు శీను, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, గోళ్ల సుధాకర్, పోలిశెట్టి అశోక్, చెరుకు రాము, నోముల రామారావు, తాటికొండ జగదీష్, చందా కిషన్, తాటికొండ రవి, కందిబండ సురేష్, కన్న గుండ్ల శ్రీనివాస్, చింతా అనిల్, వజ్రపు వెంకటేశ్వర్లు, ఆతుకూరి సత్యనారాయణ, ఎలికంటి వెంకన్న, తదితరులు ఉన్నారు.

## ప్రతి పేదవాడికి సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**నేరేడుచర్ల ,ఆగస్టు 3 ,ప్రభాతవార్త :**

ధనవంతులు తినే సన్న బియ్యం ప్రతి పేదవాడికి అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమనిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం నేరేడుచర్లలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం సందీప్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ ల తో కలిసి రేషన్ కార్డులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తుందన్నారు. రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆలోచనే నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని తెలిపారు. అన్ని వర్గాల అభ్యున్నత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యోగా తరగతులు

*బచ్చన్నపేట, ఆగస్టు3 ప్రభాతవార్త :*



ప్రస్తుత సమాజంలో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం యోగా చేయాలని అచలయోగా ఫౌండేషన్ ప్రతినిధి, యోగా గురువు మల్లేశం అన్నారు. ఆదివారం మండలకేంద్రలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యోగా క్లాసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ రోజు యోగా చేస్తే మానిసిక ప్రశాంతతో పాటు శారీర ధారుడ్యం పెరిగి, ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండే ఆస్కారం ఉందన్నారు. అందుకే అచల యోగ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్స్వామి ఆదేశాల మేరకు ప్రతీరోజు యోగా తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. యోగా, ధాన్యం అనేది ప్రతీ ఒక్కరూ అలవాటు చేసుకోవాలన్నారు. ఉదయం వేళల్లో ప్రజలు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పట్టణంలోని ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

*చిల్పూర్, ఆగస్టు 3 ప్రభాతవార్త :*



రైతులు పాడిపంటలతో అభివృద్ధి చేందాలి అని ఆదివారం బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పోట్లపల్లి శ్రీధర్రావు ఆధ్వర్యంలో పల్లగుట్ట లోని చింతలచెరువు నిండి పొంగి పొర్లిన సంతోషంలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలభిషేకం చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. శ్రీధర్రావు రైతులు మాట్లాడుతూ గత కొన్ని రోజులగా వర్షాలు సరిగ్గా పడకపోవడంతో చెరువుల ఎండిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్థానిక అధికారులతో మాట్లాడి పైప్ లైన్, కాలువల ద్వారా ఫతేపూర్, కృష్ణాజిగూడెం, పల్లగుట్ట, చిల్పూర్ చెరువులు, సొటకుంట, ఇప్పలకుంట, పాత చెరువు, కొత్త చెరువు, రాములకుంట, పుట్టలకుంట, నాగులకుంట, బర్రెంకుల, ఊరకుంట, బామన్ల కుంట, చింతల చెరువులను నింపుకున్నారు. రైతుల బాధలను అర్థం చేసుకొని చెరువులు నింపడానికి తనవంతు కృషిచేసి రైతులకన్నీరు తుడిచిన జననేత కడియం శ్రీహరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దేవస్థానం డైరెక్టర్లు, మండల నాయకులు, గ్రామనాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## సైన్స్కాంగ్రెస్కు పత్రాలు పంపడానికి గడువు పొడగింపు

*ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 3 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ ఈనెల 19న నిర్వహించే తెలంగాణ సైన్స్ కాంగ్రెస్కు పత్రాలు పంపడానికి ఆగస్టు 5వ తేదీ వరకు గడువును పొడిగించినట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఈ తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ కు 658 పత్రాల అబ్స్ట్రాక్ట్ వచ్చాయని, 476 మంది రిజిస్టర్ చేసుకున్నారని పత్రాలు సమర్పించేవారు కంపల్సరీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆర్గనైజేషన్ సెక్రటరీ ఆచార్య వెంకటరామిరెడ్డి తెలిపారు.

## రోడ్డుప్రమాదంలో ఇద్దరికి గాయాలు

*గూడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త*

మండలంలోని బొద్దుగొండ సమీపంలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడిన సంఘటన ఆదివారం జరిగింది. మండలంలోని అప్పరాజుపల్లి గ్రామానికి చెందిన కాడెబోయిన వెంకన్న, మన్నెం కరుణాకర్లు తమ ద్విచక్రవాహనంపై మహబూబాబాద్ వెళుతుండగా బొద్దుగొండ సమీపంలో జాతీయ రహదారి గోతుల మయంగా ఉన్న చోట ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోవడంతో వారిద్దరికి గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108కు ఫోన్ చేసి అంబులెన్స్లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. గుంతలమయంగా మారిన రోడ్డు వద్ద ఇలా తరచుగా వాహనప్రమాదాలు జరుగుతున్నప్పటికీ దానిని పునరుద్ధరించే దిశగా ఎలాంటి చర్యలు చేపట్టని తీరుపై మండలవాసులతో పాటు ఆ మార్గంలో నిత్యం ప్రయాణించే వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఎహెచ్ఎస్ వార్డెన్పై దాడి

*గూడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త*

విద్యార్థిని మందలించాడన్న కోపంతో అతని కుటుంబ సభ్యులు ఆశ్రమోన్నతపాఠశాల వార్డెన్పై దాడి చేసిన సంఘటన మండలంలోని సీతానాగారం గ్రామంలో ఆదివారం జరిగింది. దీనిపై సదరు వార్డెన్ ఆదివారం రాత్రి గూడూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గిరిధర్రెడ్డి తెలిపారు. మండలంలోని సీతానాగారం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో వార్డెన్గా విధులు నిర్వహిస్తున్న భూక్య బాలాజీ శనివారం విద్యార్థులుండే గదులను పరిశీలిస్తున్న సమయంలో ఓ విద్యార్థి మరో విద్యార్థిని పక్కన ఉంచుకొని సిగరెట్ కాలుస్తున్నట్లు గుర్తించి వారిని మందలించాడు. కాగా ఆదివారం ఉదయం ఇందులోని సదరు విద్యార్థి కుటుంబ సభ్యులు ఆశ్రమపాఠశాలకు చేరుకొని విద్యార్థులు అల్పాహారం చేస్తున్న సమయంలో వార్డెన్ బాలాజీపై దాడికి పాల్పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు కొందరు పాఠశాల వద్దకు చేరుకోవడంతో దాడికి పాల్పడుతున్న వారిని అడ్డుకోగా వారు అక్కడి నుండి వెళ్లిపోయినట్లు తెలిసింది. కాగా తనపై దాడి జరిగిన విషయంపై బాలాజీ గూడూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసారు. ఇదిలా ఉండగా ధూమపానం చేస్తున్నాడని విద్యార్థిని మందలించినందుకే అతని సంబంధీకులు సుమారు ఎనిమిది మంది ఆశ్రమపాఠశాలకొచ్చి తనపై దాడికి పాల్పడినట్లు వార్డెన్ బాలాజీ తెలిపారు.

## గిరిజనసమాఖ్య జిల్లా కార్యదర్శిగా రవీందర్

*గూడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త*



తెలంగాణ గిరిజన సమాఖ్య మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని లక్ష్మణ్తండాకు చెందిన మాలోతు రవీందర్నాయక్ ఎన్నికయ్యారు. ఈనెల 2న గూడూరులో నిర్వహించిన గిరిజన సమాఖ్య రెండవ జిల్లా మహాసభల్లో జిల్లా కమిటీ ఎన్నిక నిర్వహించగా తాను రెండవసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రవీందర్ తెలిపారు. తాను 2012లో సిపిఐ పార్టీలో చేరి గూడూరు మండల కన్వీనర్గా, గిరిజన సమాఖ్య నాయకుడిగా ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సకాలంలో రైతులకు యూరియా అందించాలి : సంక్షేమ పరిషత్

*కొత్తగూడ ఆగస్టు 03 ప్రభాత వార్త*

ఏజెన్సీ ప్రాంత రైతులు విత్తనాలు వేసి మొలకెత్తిన మొక్కజొన్న, పత్తి పంటలకు యూరియా వేయాల్సి ఉండగా సకాలంలో యూరియా దొరకడం లేకపోవడంతో రైతులు నాన్న ఇబ్బందులు పడుతున్నారని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మల్లెల కృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివాసి సంక్షేమ పరిషత్ అత్యవసర సమావేశం ఈసం రామస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రభుత్వం ప్రజా పాలన అంటున్న రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన నుండి ప్రజలకు ఎరువులు, యూరియా అందించలేకపోతుందని, గత నెల రోజుల నుండి వేసిన పంటలు ఏపుగా పెరిగేందుకు రైతులు యూరియా కోసం సొసైటీ సొసైటీల చుట్టూ, వ్యాపారుల చుట్టూ, తిరుగుతున్నారని అన్నారు. చేతికి వస్తున్న పంటలు ఎదగక రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం యూరియాను సకాలంలో రైతులకు అందించాలని, లేనియెడల రైతుల సమక్షంలో ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు ఈసం రామస్వామి, మోకాళ్ళ బుచ్చి రాములు, ఇరుప రవి, గట్టి చంటీ, బచ్చల బాలయ్య , ఈసం వెంకన్న, మహేందర్ తదితరులు ఉన్నారు.



## శ్రీ ముసలమ్మ ఆటో యూనియన్ అధ్యక్షులుగా మహమ్మద్ అప్సర్

*కొత్తగూడ ఆగస్టు 03 ప్రభాత వార్త*



ఆటో యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నికను మొట్ట మొదటిసారిగా ఓటింగ్ ద్వారా నిర్వహించారు. కొత్తగూడ మండల శ్రీ ముసలమ్మ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా మహమ్మద్ అప్సర్ మూడో సారి ఘన విజయం సాధించారు. ఉపాధ్యక్షుడు తాజ్నోతు రెడ్డి, కార్యదర్శి తాళ్ల రవికుమార్ , కోశాధికారి నక్క నరేష్ , గౌరవాధ్యక్షుడు పకాల స్వామి ఎన్ను కున్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కీ ప్రతి ఒక్క ఆదివాసీ కాదలాలి

*కొత్తగూడ ఆగస్టు 03 ప్రభాత వార్త*

ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం లో ఉమ్మడి కొత్తగూడ మండలం లో ఉన్న ప్రతి ఒక ఆదివాసి స్వేచ్ఛగా కదిలి వేడుకల్లో పాల్గొనాలని ఆదివాసి సమన్వయ సంఘాల కమిటీ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ , ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసి సేన, ఆదివాసి ఉద్యోగుల సంఘం ఏటిఏ, పిటిఎఫ్, ఏఈడబ్ల్యూసిఏ సంఘాలు అన్ని కలిసి ఆదివాసి సమన్వయ కమిటీగా ఏర్పాటు చేసి ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి కొత్తగూడ మండలం లో ఉన్న ఆదివాసీలు ప్రతి గ్రామంలో నుండి ఉదయం 09:00 గంటలకు ఆదివాసి జెండా ఎగరవేసి గ్రామాలలో ఉన్న ఆదివాసి దొర పటేళ్లు, మహిళలు, గ్రామస్తులు, యువతి యువకులు, ఉద్యోగులు అందరూ మండల కేంద్రంలో జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి, తుడ్మ దెబ్బ కొత్తగూడ మండల అధ్యక్షులు పూనెం సందీప్ దొర, తుడుం దెబ్బ మండల నాయకులు పేనక సతీష్, ఈసం వెంకన్న, కొట్టెం నాగేశ్వరరావు, అలం జంపయ్య, సిద్ధబోయిన లక్షీ ్మనారాయణ, అదివాసి సేన కల్తీ నరేష్, ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆగబోయిన ప్రశాంత్, ఆదివాసి ఉద్యోగుల సంఘం నాయకులు సిద్ధబోయిన బిక్షం, చుంచ సారయ్య దొర, వాసం నర్సయ్య, కల్తీ ఎల్లయ్య వట్టం సాయిలు, వ్వాస కిశ్నేదర్, జేజ్జరీ శివ కృష్ణ, పెనక ప్రభాకర్, ఏంపల్లి క్రిష్ణ, అలెం సాంబయ్య, సిద్దబోయిన లక్షి ్మ నారాయణ, ఆదివాసి నిరుద్యోగ సంఘం ఇర్ప శ్రీ కాంత్, తాటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లాలి : బీజేపీ

*కొత్తగూడ ఆగస్టు 03 ప్రభాత వార్త*

కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి చెయ్యాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోత్ స్వరూప పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రం లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాల కు సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరిస్తూ మండల కేంద్రం లోని వర్తక, వ్యాపార సంస్థల వారికీ మరియు ప్రజలకు పంపిణీ చేశారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందని, గ్రామ స్థాయి వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయని నేడు గ్రామాల్లో సీసీ రోడ్లు, ఉచిత బియ్యం, మరుగుదొడ్లు, యూరియా సబ్సిడీ ఉచిత గ్యాస్, ముద్ర యోజన, ( బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బోనాల ప్రవీణ్ చారి, బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ. నవీన్ నాయక్, సీనియర్ నాయకుడు తోటకూరి మధు, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కొట్టె శ్రీనివాస్, సీనియర్ నాయకులు బానోత్ హరిలాల్, తుపాకుల పరుశురాం, గుగులోత్ రూప్లా నాయక్, చేవ్వ రాంచందర్, వాసు, గంగాపురపు బిక్షపతి, బోడ సుమన్ నాయక్ పాల్గొన్నారు.



# ఇప్పట్లో స్థానిక ఎన్నికలు లేనట్లేనా..?

**-బిసి బిల్లు 42శాతం రిజర్వేషన్‌పై తర్జనభర్జన**

**-కేంద్ర వైఖరి తెలే వరకు ఆశావాహులకు నిరాశేనా..!**



మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

తెలంగాణ హైకోర్టు ఆదేశాల ప్రకారం సెప్టెంబర్ నెలలోపు రాష్ట్రంలోని అన్ని స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 42శాతం బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించిన విషయం విదితమే. దీంతో స్థానిక ఎన్నికలు నోటిఫికేషన్ విడుదల అవుతుందని పలువురు ప్రజాప్రతినిధులు బహిరంగంగానే వేదికలపై ప్రసంగాలు చేశారు. దీంతో ఆయా పార్టీల చోటా నాయకులు తామంటే తామే అన్న దోరణిలో ప్రజాప్రతినిధులను కలుస్తూ తమకే అంటే తమకే సీటు కేటాంచాలని నాయకుల చుట్టూ తిరిగారు. కొన్ని గ్రామాల్లో అయితే ముందస్తుగానే తనను సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకుంటే లక్షల్లో డబ్బును గ్రామ అభివృద్ధి కొరకు వెచ్చిస్తానని హామిలు కూడా ఇవ్వడం జరిగిందట. మరికొన్ని గ్రామాల్లో బాండ్ పేపర్‌లు కూడా రాసిచ్చారని పలువురు చర్చించుకున్నారు. కొన్ని గ్రామాల్లో హాడావిడి రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఎన్నికల కోడ్ వస్తే ఎలాంటి సంక్షేమ పథకాలు ప్రారంబించకూడదు కాబట్టి ముందునే నాయకులు హాడావిడి చేసి ఓటుబ్యాంకును తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నాలు చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిసి బిల్లును ఇటీవలే కేంద్రానికి పంపగా వారు నాన్చుడు దోరణితో వ్యవహరించడంతో అసలు బిసి రిజర్వేషన్ బిల్లుకు మోక్షం కలుగుతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బిసి రిజర్వేషన్ బిల్లుకు కేంద్రం ఆమోదం తెలిపితేనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో పదవులపై ఆశలు పెట్టుకున్న చోటా నాయకులకు నిరాశే తప్పదా అనే చర్చ కొనసాగుతుంది. ఏది ఏమైనా కేంద్రప్రభుత్వం బిసి బిల్లుపై వైఖరి తేలే వరకు స్థానిక ఎన్నికలు లేనట్లేనని పలువురు చర్చించుకుంటున్నారు.

# స్నేహం..అనిర్వచనీయం..అద్వితీయం...

**-ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా కాటారం మహిళల సందడి**

**-చూపరులను ఆకట్టుకున్న ఫ్రెండ్ షిప్ డే వేడుకలు**

**-కాటారం మహిళల ఆధ్వర్యంలో ఫ్రెండ్‌షిప్ డే సంబరాలు**



కాటారం, ఆగష్టు 3, ప్రభాతవార్త

'బృందావనంలో గోపాలురతో కన్నయ్య చేసిన దోస్తీ..కుచేలుడితో కృష్ణుడి స్నేహం..రామాయణంలో శ్రీరాముడు..సుగ్రీవుల మైత్రి. అశోకవనంతో కాపలాగా ఉన్న త్రిజట సీతమ్మతల్లికి ఎన్నో విధాలుగా ఊరడించి స్నేహనికి ప్రతీకగా నిలువగా..దశరథుడితో ఉన్న మైత్రితో జటాయువు సీతమ్మ తల్లిని రక్షించుకునేందుకు రావణుడితో ప్రాణాలొడ్డి పోరాడింది. కర్ణుడు, దుర్యోధనుడి స్నేహం మంచి, చెడు, విచక్షణ, కీర్తి, అపకీర్తికి తావులేదని మహభారతం వివరించింది' అని పలువురు తెలిపారు.



స్నేహం..అనిర్వచనీయం..అద్వితీయం..అమ్మ అనే పదం తరువాత ఆత్మీయతను పంచే ఏకైక బంధం స్నేహం. కంటికి దూరమైనా మనసుకు దగ్గరగా ఉండేది స్నేహం అని, ఆపదలో ఉన్నప్పుడు ధైర్యం, ఓదార్పునిచ్చేది నేస్తం..విజయం సాధించినప్పుడు చప్పట్లు కొట్టేవారు నిజమైన స్నేహితులని అన్నారు.

ఆదివారం ఫ్రెండ్‌షిప్ డేను పురస్కరించుకొని కాటారం మండలకేంద్రంలోని మంథని రోడ్ వైపున గల మహిళలు ఘనంగా ఫ్రెండ్ షిప్ డే వేడుకలను నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ఫ్రెండ్ షిప్ బ్యాండ్‌లు కట్టుకొని ఒకరికొకరు శుభాకాంక్షలను తెలియజేశారు. అదేవిధంగా వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. క్విజ్‌లు నిర్వహించి సందడి చేశారు. కార్యక్రమంలో మహిళలు బొమ్మన సరోజన, జాడీ మహేశ్వరి, అయిత శకుంతల, బొమ్మ దీపిక, గైని తేజశ్రీ, స్వప్న, స్వరూప, రజిత, రేణుక, సరిత, మంజుల, రిజ్వాన, మంత్రి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఆక్స్‌ఫర్డ్‌లో ఎన్నికల సందడి..!

**-బ్యాలెట్ పద్ధతిన ఎస్‌పీఎల్, ఏఎస్‌పీఎల్‌కు మాక్ పోలింగ్**

**-ఓటు హక్కును వినియోగించుకున్న 274 మంది విద్యార్థులు..**

**-ఈ నెల 6న ఫలితాల వెల్లడికి కోర్ కమిటీ స్పష్టం..**

భూపాలపల్లి, ఆగష్టు 3, ప్రభాతవార్త




విద్యార్థులకు ఎన్నికల్లో నాయకత్వాన్ని పెంపొందించడానికి, ప్రజాస్వామ్య ప్రక్రియలో వారిని భాగస్వాములను చేయడానికి, ఎన్నికలపై అవగాహన కల్పించడంలో భాగంగా ఆక్స్ ఫర్డ్ పాఠశాల వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎన్నికలు ఎలా జరుగుతాయి, ఎలా ఓటు వేయాలి, గెలుపు ఎవరికి ఎలా వరిస్తుంది అనే అంశాలపై విద్యార్థుల్లో చైతన్యం తీసుకరావడంలో భాగంగా ఎస్‌పిఎల్, ఏఎస్‌పిఎల్ ఎన్నికల ప్రక్రియను చేపట్టారు. బ్యాలెట్ పద్ధతిన ఓటింగ్ బ్యాలెట్ పద్ధతినే ఈ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. ఎస్‌పిఎల్ స్కూల్ పీపుల్ లీడర్ హెడ్ బాయ్‌కి గాను ఇద్దరూ, హెడ్ గర్ల్‌కు గాను ముగ్గురు పోటీలో నిలిచారు. అలాగే ఏఎస్‌పిఎల్ హెడ్ బాయ్‌కి గాను ముగ్గురు, హెడ్ గర్ల్‌కు గాను నలుగురు పోటీలో నిలిచారు. వీరిని ఎన్నుకునేందుకు మూడో తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులు మొత్తంగా 274 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**–ఈ నెల 6న ఫలితాల వెల్లడి..**

ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో జరిగినటువంటి ఎన్నికల ఫలితాలు ఈనెల ఆరవ తేదీన వెల్లడించనున్నట్లు కోర్ కమిటీ స్పష్టం చేసింది. కరస్పాండెంట్ కరణ్, చైర్‌ఫర్సన్ సంగీత, వైస్ ప్రిన్సిపల్ భీజూ, ఇంచార్జ్ ఆశాశ్రీతో పాటు మొత్తంగా పదిమంది అధ్యాపక బృందం ఎన్నికల నిర్వహణలో పాలుపంచుకున్నారు.

## పలు గ్రామాల్లో పోచమ్మ బోనాల వేడుకలు

చెన్నారావుపేట, ఆగష్టు 3, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో పోచమ్మ బోనాల వేడుకలు ఆదివారం సందడిగా జరిగాయి. శ్రావణమాసాన్ని పురస్కరించుకొని పలువురు పోచమ్మతల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగానే వివిధ గ్రామాల్లో వారు బోనాలతో పోచమ్మ గుళ్ల వద్దకు తరలివెళ్లారు. పిల్లా పాపలతో కుటుంబ సభ్యులు చల్లంగా ఉండాలని పాడిపంటలతో తులతూగాలని పోచమ్మతల్లిని వేడుకున్నారు. ఈ వేడుకల కోసం ఆయా గ్రామాల్లో పోచమ్మ దేవాలయ వద్ద గ్రామపంచాయతీ తగిన ఏర్పాటు కల్పించారు.



# డోర్నకల్‌లో బోనాల సందడి

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాత వార్త :

జిల్లాలోని డోర్నకల్ మండల కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు మాజీ జెడ్పీటీసీ కోటిలింగం అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా కోటిలింగం మాట్లాడుతూ పవిత్రమైన శ్రావణమాసంలో బోనాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. సకాలంలో వర్షాలు కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. బోనాల ఉత్సవాల సందర్భంగా మండల వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు ఉదయాన్నే తలంటూ స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి బోనం అన్నం వండుకొని ఊరేగింపుగా స్థానిక ముత్యాలమ్మ ఆలయానికి వెళ్లారు. అక్కడ బోనాలు సమర్పించి ముత్యాలమ్మ తల్లికి మొక్కులు చెలించుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కేశబోయిన కోటిలింగం, సకినాల వెంకన్న, దేశబోయిన వెంకటేష్, దాసంరి శ్రీను, పచ్చిపాల మల్లేషం, బొబ్బాల ఉపేందర్, ఉపేందర్, తదితరుల పాల్గొన్నారు. పట్టణంలోని ప్రముఖులు పాల్గొన్నారు.



కోటిలింగం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ